ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone: 4343

సంపుటి 9 : సంచిక 22 | విజయవాడ, జులై 22, 1968 సోమవారం | 6 పేజీలు : 12 పైసలు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా ఉ.పై.	పోస్టు ద్వారా ఉ.పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 334 విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

(సచిత్ర వార పత్రిక)

★

మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం

వారం వారం తప్పక చదవండి

★

పేజీలు: 64 వెల: 40 పైసలు

నాన్-కమ్యూనిస్టు ప్రతిపక్షాల సూచనకు తిరస్కృతి

రష్యా చర్యను నిరసించే తీర్మానాన్ని ప్రవేశపెట్టడం సముచితం కాదని ప్రధాని ఇందిరా గాంధి స్పష్టీకరణ

తమ విధానాన్ని మార్చుకొనబోమని ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుని ప్రకటన

పార్లమెంట్ వర్షాకాల సమావేశం నేడే ప్రారంభం

న్యూఢిల్లీ, జులై 21—

పాకిస్తాన్‌కు ఆయుధాలను సరఫరా చేయాలన్న సోవియెట్ నిర్ణయాన్ని నిరసించే పార్లమెంటరీ తీర్మానాన్ని బలపరచాలని కోరుతూ నాన్ కమ్యూనిస్టు ప్రతిపక్ష నాయకులు చేసిన సూచనను ప్రభుత్వం తిరస్కరించినట్టు నేటి ఉదయం ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ నాథ్‌పాయ్‌కు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తెలియజేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిర అహ్వానాన్ని పురస్కరించుకొని నేడు శ్రీ నాథ్‌పాయ్ అమెతో సమావేశమై 45 నిమిషాలపైగా చర్చలు జరిపారు.

ప్రధాని శ్రీమతి ఇందిర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజాసోషలిస్టు నాయకునికి వివరించారు.

ప్రస్తుత పరిస్థితిలో జాతీయ ప్రయోజనాలను కాపాడు కొనడానికి తన తీర్మానం కనీస ప్రాయమైనదని శ్రీ నాథ్‌పాయ్ వాదించగా, అట్టి తీర్మానం సముచితం కాజాలదని శ్రీమతి ఇందిర స్పష్టీకరించారు.

ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ నాథ్‌పాయ్ పట్టుదల వహిస్తూ ఇట్టి తీర్మానం అవసరమని తాను భావిస్తున్నానని, దాన్ని ప్రభుత్వం వ్యతిరేకించరాదని ప్రధానిని కోరారు.

పార్లమెంట్ సమావేశం నేడే ప్రారంభం

పార్లమెంట్ వర్షాకాల సమావేశం రేపు ప్రారంభమౌతుంది.

పాకిస్తాన్‌కు ఆయుధాలను విక్రయించడానికి సోవియెట్ యూనియన్ నిర్ణయించినదన్న సమయంలో ఈ సమావేశం జరుగుతున్నది. ప్రభుత్వానికీ, ప్రతిపక్షాలకు మధ్య ఈ సమస్యపైన కొన్ని అంతరంగిక సమస్యలపైన ఎట్టి తీవ్ర వాగ్వివాదాలు జరగనున్నదీ సభా కార్యక్రమాలు సరళివి బట్టి మాత్రమే తెలుసుకొనవలసి వుంటుంది కాని, ముందుగా ఊహించడం కష్టసాధ్యమని పి. టి. ఐ. పార్లమెంటరీ ప్రత్యేక ప్రతినిధి వ్రాస్తున్నాడు.

రష్యన్ విధానంలో మార్పులు వచ్చినట్టు ద్యోతకం కాగానే రాజకీయ వర్గాలలో పెనుతుపాను చెలరేగే సూచనలు కానవచ్చాయి.

ఆయుధ సరఫరా ఒప్పందం దిగ్భ్రాంతి కలిగించగా, క్రిందటి వారంలో ప్రధాని ప్రతిపక్ష నాయకులతో చర్చలు జరిపి ఇండో - సోవియెట్ మైత్రి ప్రాధాన్యాన్ని గురించి వివరించడంలో ప్రతిపక్షాలు కోపోద్రిక్తమైనాయి. ఈ పరిస్థితుల దృష్ట్యా సోవియెట్ యూనియన్ కంటె ఇండియా ప్రభుత్వమే ప్రతిపక్షాల విమర్శలకు ఎక్కువగా గురికాగలదని భావిస్తున్నారు.



దేశంలో గోధుమ పుష్కలంగా పండిన సందర్భంగా విడుదలచేసిన తపాలా బిళ్ళల మొదటి షీటును కమ్యూనికేషన్ల మంత్రి డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ వద్ద కొన్న ప్రధాని ఇందిరా గాంధి

లోకంతీరు

"అవును, తిరపతివెళ్లొచ్చా స్కూల్ ఫైనల్ ఇంగ్లీషు, తెలుగు టెక్‌స్టులు దొరికితే జూట్టు ఇస్తానని మొక్కుకున్నాగా !"

జనసంఘం ప్రదర్శన

న్యూఢిల్లీలో ముగ్గురు ఎం. పి. లతో సహా 312 మంది కార్యకర్తల నిర్బంధం

సోవియెట్ సమాచార కేంద్రం సమీపాన గుంపును చెదరగొట్టడానికి పోలీసులచే బాష్పవాయు ప్రయోగం

న్యూఢిల్లీ, జులై 21—

పాకిస్తాన్‌కు రష్యా ఆయుధ సహాయానికి వ్యతిరేకంగా ప్రదర్శన సాగిస్తూ నేడు నగరంలో 144 వ సెక్షన్‌ను ధిక్కరించిన కారణంగా ముగ్గురు పార్లమెంట్ సభ్యులతో సహా పన్నెండుమంది జనసంఘం నాయకులను, దాదాపు మూడువందల మంది కార్యకర్తలను అరెస్టు చేశారు.

సోవియెట్ యూనియన్ సమాచార కేంద్రం సమీపాన గుమికూడిన ప్రదర్శకుల సమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును కూడా ప్రయోగించారు.

నేటి ఉదయం 3,000 మందికి పైగా జనసంఘం కార్యకర్తలు న్యూఢిల్లీ మునిసిపల్ ప్రాంతం వెలుపల అజ్మీర్ గేటువద్ద గుమికూడారు. అక్కడ బహిరంగ సభ జరిగిన తర్వాత వారు జట్లు జట్లుగా బయలుదేరి సోవియెట్ సమాచార కేంద్రం వున్న కానాట్ ప్లేస్‌కు బయలుదేరి వెళ్ళారు.

ప్రదర్శకులు ఎప్పటికప్పుడు తమ మార్గాన్ని మార్చుకొని, పోలీసులబారి పడకుండా తప్పించుకొన్నారు. వివిధ ప్రదేశాలలో వియమితమైన పోలీసు దళాలు సోవియెట్ సమాచార కేంద్రం పరిసరాలలోకి ప్రదర్శకులు వెళ్ళడాన్ని నివారించడం కష్టసాధ్యమైంది.

రెండుబోట్ల నాయకులు, కొందరు కార్యకర్తలు అరెస్టు అయ్యారు: కాని, ఎన్నో కట్టుదిట్టాలను ఛేదించుకొని సమాచార కేంద్రం దగ్గరికి చేరిన దాదాపు వెయ్యిమంది ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు.

అరెస్టుఅయిన జనసంఘం నాయకులలో అయిదుగురు పోలీసులు తమ వెంటరాగా సమాచార కేంద్రానికి వెళ్ళి, అక్కడవున్న ప్రధానాధికారికి ఒక మెమొరాండం సమర్పించారు.

అంతకుముందు జనసంఘం ప్రదర్శకులు పాకిస్తాన్‌కు రష్యా ఆయుధ సహాయాన్ని విరమించారు వారు.

"మేము అమెరికన్ పాటన్ ట్యాంకులను ఇదివరకే విధ్వంసం చేశాము. ఇక రష్యన్ ట్యాంకులనుకూడా నాశనం చేస్తాము"అని వినాదాలు చేశారు.

రైల్వేశాఖ పరిపాలన పటిష్టానికి సూచనలు

పార్లమెంట్ సభ్యులతో శ్రీ పూనాచా చర్చలు

న్యూఢిల్లీ, జులై 21—రైల్వేశాఖ పరిపాలనను కట్టుదిట్టం చేయడానికి పార్లమెంటు సభ్యులు రైల్వేమంత్రితో జరిపిన సమావేశంలో కొన్నిసూచనలు చేశారు.

సీనియర్-జూనియర్ ఉద్యోగుల మధ్య గండిని తగ్గించడం. అనేక సంఘాలను లేకుండా చేయడం, క్రమశిక్షణా యంత్రాంగాన్ని పటిష్టపరంగా చేయడం అ సూచనలలో ఉన్నాయి.

రైల్వేశాఖ మంత్రి శ్రీ సి.ఎం. పూనాచా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు, రైల్వే ఉద్యోగులలోని కొన్ని సెక్షన్‌లలో పెరుగుతున్న శిక్షణా రాహిత్యం, అక్రమ పట్ల పరుగుతున్న ఆందోళనను వ్యక్తం చేయడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.

మలేసియా ప్రధాని టుంకు భట్మండూ పయనం

న్యూఢిల్లీ, జులై 21— మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రహ్మాన్ నేపాల్ సందర్శనకు నేటి ఉదయం ఇక్కడి నుంచి బయలుదేరి ఖట్మండూ వెళ్ళారు.

విదేశీ పెట్టుబడుల బోర్డు

కేంద్రప్రభుత్వంచే ఏర్పాటు

న్యూఢిల్లీ, జులై 21— విదేశీ ప్రైవేటు పెట్టుబడులు, సహకారాలకు సంబంధించిన సమస్యలను త్వరగా పరిష్కరించడానికి విదేశీ పెట్టుబడుల బోర్డును ఏర్పాటు చేస్తున్నట్టు కేంద్రప్రభుత్వం నిన్న ప్రకటించింది.

రష్యా నిర్ణయం పట్ల కాంగ్రెసు ఎం. పి. ల తీవ్ర ఆందోళన

న్యూఢిల్లీ, జులై 21—

పాకిస్తాన్‌కు రష్యా ఆయుధాలు అమ్మడానికి చేసిన నిర్ణయం పట్ల నే డిక్కడ సమావేశమైన కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం తన "తీవ్ర ఆందోళన"ను వెలిబుచ్చింది.

సోవియెట్ చర్య మూలంగా పాకిస్తాన్ యుద్ధోన్మాదం పెరుగుతుందని అందు మూలంగా భారతదేశంపై పెద్దభారం పడుతుందని కూడా కార్యవర్గం అభిప్రాయపడింది. "సంతోషంగా ఈ భారాన్ని మోయడానికి" ప్రజల్ని సిద్ధంచేయాలని కూడా కార్యవర్గం కోరింది.

"పెద్దభారం" అన్న దానికి కార్యవర్గ అభిప్రాయాన్ని అధికార ప్రతినిధి వివరించలేదు.

దేశపు దీర్ఘకాల ప్రయోజనాలదృష్ట్యా స్వయంశక్తిపై ఆధారపడే విధానంకంటె మంచివిధానం మరొకటిలేదని అందరూ అభిప్రాయపడ్డారు.

రెండు గంటలపాటు జరిగిన ఆ సమావేశం తరువాత, సోవియట్ నిర్ణయాన్ని ఖండిస్తూ పార్లమెంటు తీర్మానించడం మూలంగా లాభించేది ఏమీలేదని ప్రధాన మంత్రి చెప్పిన దానితో అందరూ ఏకీభవించినట్టు ఆ ప్రతినిధి చెప్పారు.

వరక్కా బరాక్ సమస్యలో సోవియెట్ జోక్యం కలిగించుకున్నందుకు పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీరామ్‌సుభగ్ సింగ్‌తో సహా అనేకమంది సభ్యులు చర్చల సందర్భంలో విమర్శించారు. ఈ విషయంలో శ్రీమతి ఇందిరకు సోవియెట్ ప్రధాని శ్రీ కోసిగిన్ వ్రాసిన లేఖకు తమ అభ్యంతరం తెలియజేశారు.

ఈ వివాదంలో మూడోపార్టీ జోక్యానికి భారత ప్రభుత్వం అనుమతి ఇవ్వదని,కాని, "పాకిస్తాన్‌తో ద్విపక్ష సంభాషణలద్వారా పరిష్కారం చేసుకొనడానికి" సిద్ధంగా ఉన్నామని శ్రీమతి ఇందిరాగాంధి హామీ ఇచ్చారు.

కాశ్మీరు భద్రతకు ఏ ప్రమాదం వచ్చినా ఎదుర్కొనడానికి భారతదేశం సర్వసిద్ధంగా ఉందని రక్షణశాఖ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ కార్యవర్గం సమావేశంలో చెప్పారు.

సోవియెట్ ఆయుధ సరఫరా జరుపుతే పాకిస్తాన్ మరి ఒక సైనిక చర్యకు పూనుకుంటుందేమోనని కొంతమంది సభ్యులు సందేహాలను వెలిబుచ్చారు.

కార్యవర్గ సమావేశం జరుగుతూ ఉండగానే ప్రధాని, శ్రీ నాథ్‌పాయ్‌ని కలుసుకోడానికి బయటకు వచ్చి, ప్రతిపక్షం సూచించిన పద్ధతిలో పార్లమెంట్ తీర్మానం

(మిగతా 3 వ పేజీలో)

'యుద్ధచర్యలను హానోయ్ వెంటనే నిలిపివేయాలి'

అమెరికా, దక్షిణ వియత్నాంల సూచన

తిరిగి పెద్దఎత్తున దాడులు సాగించడానికి కమ్యూనిస్టులు సంసిద్ధమౌతున్నట్టు జాన్సన్, థియూల ప్రకటన

హొనలులూ, జులై 21—

వియత్నాం యుద్ధానికి అంతిమ పరిష్కారాన్ని సాధించడానికి నాందిగా పోరాటాన్ని పూర్తిగా నిలుపుదల చేసేటట్టు ఉత్తర వియత్నాంపై ఒత్తిడి తీసికొనిరావాలని ప్రెసిడెంట్ జాన్సన్, ప్రెసిడెంట్ గుయన్‌వాన్ థియూలు నిన్న కోరారు.

పెద్ద ఎత్తున తిరిగి దాడులను సాగించడానికి హానోయ్ సంసిద్ధమౌతున్నదనడానికి ఆధారాలు కలవని వారు తెలియచేశారు.

ఇక్కడ శిఖరాగ్ర సమావేశం ముగిసిన తర్వాత వెలువడిన సంయుక్త ప్రకటన మార్చి 31 వ తేదీన బాంబుల దాడులను కొన్ని ప్రాంతాలకు పరిమితం చేస్తూ ప్రెసిడెంట్ జాన్సన్ జారీచేసిన ఉత్తరువుకు అనుగుణంగా ఉత్తర వియత్నాం ఇంకా సుహృద్భావ పూర్వక చర్యలేవీ తీసికొనవలసి వున్నదని ఉభయ దేశాల అధిపతులు అభిప్రాయపడినట్టు తెల్పుతున్నది.

ఒక వైపున రాయబారాలు జరుపుతూ, మరొకవైపున పోరాటాన్ని కొనసాగించాలన్న విధానాన్ని హానోయ్ అనుసరిస్తున్నట్టు అర్థమౌతున్నదని కూడా ఈ ప్రకటన వివరించింది.

శాంతి చర్చలను ఉత్తర వియత్నాం తన ప్రచారావసరాలకు వినియోగించుకొనడం విచారకరమని పేర్కొంటూ, దక్షిణ వియత్నాంలో ఉత్తర వియత్నామ్ సేనలు పని చేస్తున్నదన్న విషయాన్ని హానోయ్ చెప్పుకొనకపోవడం వాస్తవ విరుద్ధమని ఈ ప్రకటన స్పష్టీకరించింది.

హానోయ్ వైఖరి

పారిస్, జులై 21— ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబుల దాడులను నిర్విఘంధంగా విరమించాలని శాంతి చర్చలలో పాల్గొంటున్న హానోయ్ ప్రతినిధివర్గం నిన్న పునరుద్ఘాటించింది.

1954 జినీవా ఒప్పందాల 14 వ వార్షికోత్సవం సందర్భంలో జరిగిన సమావేశంలో హానోయ్ ప్రతినిధివర్గం ప్రకటన పదిని వినిపించబడింది.

ప్రపంచాభిప్రాయాన్ని పెత్రోపస పట్టించడమే అమెరికన్‌ల లక్ష్యమని ఈ ప్రకటన ఆరోపించింది.

కుటుంబనియంత్రణ పథకాల అమలుకు కృషి

వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రు. 26 కోట్లు కేటాయింపు

ఆంధ్రప్రదేశ్‌కు రు. 242 లక్షలు మంజూరు

న్యూఢిల్లీ, జులై 21—

ప్రస్తుత ఆర్థిక సంవత్సర కాలంలో కుటుంబనియంత్రణకు సంబంధించిన వివిధ పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలకు 26 కోట్ల 15 లక్షల రూపాయలను కేంద్ర ఆరోగ్య. కుటుంబనియంత్రణ మంత్రిత్వ శాఖ కేటాయించింది.

ఈ మొత్తంలో ఆంధ్రప్రదేశ్‌కు రు. 242 లక్షలు, ఉత్తరప్రదేశ్‌కు రు. 319 లక్షలు. మహారాష్ట్రకు రు. 290 లక్షలు, మధ్యప్రదేశ్‌కు రు. 244 లక్షలు లభ్యం చేయడం జరుగుతుంది.

రాష్ట్ర ప్రభుత్వాలు సమర్పించిన బడ్జెట్ ఎస్టిమేట్లు, 1968-69 సంవత్సరానికి నిర్ణయించిన లక్ష్యాలను పరిగణనలోనికి తీసుకొని ఈ కేటాయింపులను నిర్ణయించడం జరిగింది.

తక్కిన రాష్ట్రాలకు సహాయం ఈ కింది విధంగా లభ్యంకాగలదు: గుజరాత్ రు 189 లక్షలు, బీహార్ రు 158 లక్షలు, మైసూర్ రు 160 లక్షలు, రాజస్థాన్ రు 155 లక్షలు. మద్రాసు రు 158 లక్షలు, కేరళ రు 130 లక్షలు, పశ్చిమ బెంగాల్ రు 205 లక్షలు.

కేరళ, మైసూరు, అస్సాంలలో వరదలు

ఢిల్లీ సమీపాన యమునా నదికి పొంగు

త్రివేంద్రం, జులై 21—

ఉత్తర ప్రాంతంలో వున్న కన్ననూరు జిల్లాలో వరద పరిస్థితి కొంత మెరుగైనప్పటికీ, వెల్లువగా వస్తున్న వరద నీటి మూలంగా కాలికట్, కొట్టాయం జిల్లాలలో నిన్న కొత్త ప్రాంతాలు జలమయ్యాయి.

కన్ననూర్, కాలికట్ జిల్లాలలో మరి ఆరుగురు మృతి చెందినట్టు వార్త రావడంతో మొత్తం మృతుల సంఖ్య 50కి పెరిగింది.

చాలియార్, కడలుండి నదులు కరకట్టల మీదుగా ప్రవహిస్తున్నాయి.

ఒడగరా, క్విలాండి, తిరూర్ తాలూకాలలో నీటిమట్టం ఇంకా పెరుగుతూనే ఉంది. కాలికట్ పట్టణంలో నాలుగు అడుగుల నుంచి అడుగువరకు అనేక ప్రాంతాలలో నీటిమట్టం మొన్నటికంటె పెరిగింది.

కాలికట్, కన్ననూరు జిల్లాలనుంచి లక్ష 25 వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

గత 24 నాలుగు గంటలలోనూ కాలికట్ పట్టణంలోను, జిల్లాలలోని ఇతర ప్రాంతాల నుంచి కనీసం అయిదువేల మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

వర్షం కొద్దిగా తగ్గినప్పటికీ, కొట్టాయం పట్టణంలోను, కొట్టాయం జిల్లాలో చెంగన్‌చెర్రి, వాయికం తాలూకాలోని పల్లపు ప్రాంతాలలో వరద నీటి మట్టం నిన్న సాయంత్రానికి బాగా పెరిగింది.

బాగా దెబ్బతిన్న వాయికం తాలూకా నుంచి రెండువేల కుటుంబాలకు పైగా సురక్షిత ప్రాంతాలకు తరలించబడ్డాయి. కొట్టాయం, ఎర్నాకుళం మధ్య రోడ్డు నాలుగుమైళ్ళ పొడవున రెండు, మూడు అడుగుల నీటిలో మునిగివున్నందున బస్సు సర్వీసును నిన్న ఉదయం నుంచి రద్దుచేశారు.

కన్ననూరు జిల్లాలో రెండు కర్రల వంతెనలు వరదనీటికి కొట్టుకుపోయాయి.

తమతమ ప్రాంతాలలో సహాయకార్యక్రమాలకు ఖర్చుపెట్టడానికి తొమ్మిది జిల్లాల కలెక్టర్లకు కేరళ ప్రభుత్వం 3,70 లక్షల రూపాయలు ఇచ్చింది. కన్ననూరు. కాలికట్ జిల్లాలకు ఒక్కొక్కదానికి లక్షరూపాయలు కేటాయించారు.

వేనాడ్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడడంమూలంగా కాఫీ, రబ్బర్, ఇతర వ్యాపార పంటలు బాగా దెబ్బతిన్నాయి.

కాలికట్‌జిల్లాలో కనీసం లక్ష ఆరటి చెట్లు పూర్తిగా నాశనమై ఉంటాయి.

నిన్న ఉదయం 8.30 గంటలతో అంతకుముందు 24 గంటలలోనూ కాలికట్‌లో నాలుగు దుక్కులకుపైగా వర్షం పడింది.

మార్క్సిస్టుపార్టీ ఆధ్వర్యాన ఉన్న రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. చాతున్ని మాస్టర్, లాటరీ ద్వారా వచ్చిన ధనాన్ని వరద బాధితుల సహాయ కార్యక్రమానికి ఖర్చుపెట్ట వలసిందని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతు సంఘ కార్యకర్తలు వరద సహాయ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు. వరద ముంపుకు గురైన ప్రాంతాలలో అఖిలపక్ష కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు.

త్రిచూర్ జిల్లాలో నిన్న కూడా భారీ వర్షాలు పడుతూనే వున్నాయి. ఇందుమూలముగా 25 వేల కుటుంబాలు ఇబ్బందుల పాలైనాయి.

పీచీకాం రిజర్వాయర్ పూర్తిగా నిండిపోయింది, ఇప్పటి మాదిరిగానే మరిరెండు రోజులు వర్షం కురిస్తే డామ్ పైగా నీరు ప్రవహించే ప్రమాదం వుంది.

రాష్ట్రంలోని రోడ్లకు వరదల మూలంగా తీవ్రనష్టం జరిగిందని పి. డబ్ల్యు. డి. శాఖ మంత్రి శ్రీ టి. కె. దివాకరన్ తెలియజేశారు, వాటి పరమ్మత్తులకు ప్రత్యేక నిధులను కేటాయించవలసి ఉందని కూడా ఆయన చెప్పారు.

వరద సహాయక కార్యక్రమాలకుగాను ప్రతి మునిసిపాలిటీలకు ప్రభుత్వం ప్రత్యేక అనుమతి ఇచ్చిందని ఆయన తెలియజేశారు.

గత వారం రోజులలోను కాలికట్ పట్టణంలో పదిహేను గంటలు మాత్రం వర్షం లేకుండా ఉంది. నిన్న ఉదయం 8.30 గంటలలో అంతమధ్యే గత నూటతొంబై గంటలలోనూ సుమారు 72 దుక్కుల వర్షం కురిసినట్టు అధికార లెక్కలనుబట్టి తెలుస్తున్నది. జులై నెల మొదటి పందొమ్మిది రోజులలోను సుమారు నూట పన్నెండు దుక్కుల వర్షం పడింది. గత జూన్ నెల ఒకటవ తేదీనుంచి 216 దుక్కుల వర్షం పడింది.

అస్సాంలో 18 మంది మృతి

ఈ సంవత్సరం బ్రహ్మపుత్ర, దాని ఉప నదులకు వచ్చిన వరదల మూలంగా అస్సాంలోపదునెనిమిది మంది చనిపోయారు. అనేకవేల పశువులు చనిపోయాయి. లెక్కలేనన్నిఇండ్లు కొట్టుకుపోయాయి.

బ్రహ్మపుత్ర, దాని ఉప నదులు తిరిగి పొంగి, నిన్న ప్రమాద స్థాయిదాటి ప్రవహిస్తున్నాయి.

బ్రహ్మపుత్రలోయ ప్రాంతం మొత్తం వరదముంపుకు గురైంది.

దిగువ అస్సాంలోని నదులుకూడా గత నాలుగు రోజులుగా ప్రమాదస్థాయి దాటి ప్రవహిస్తున్నాయి. కచార్ జిల్లాలో రోడ్డు, రైలు రవాణాలకు అనేక ప్రాంతాలలో అంతరాయం కలిగింది.

గోల్‌పారా జిల్లాలో వరదమూలంగా పంటల నష్టం సుమారు ముప్పైలక్షల రూపాయలు ఉంటుందని అధికారుల అంచనా.

యమునానదికి వరద

యమునానదికి వరద వచ్చింది, ప్రమాద స్థాయికిమించి ప్రవహిస్తున్నది.

అరిపూర్, షాదారా బ్లాకులలో 22 గ్రామాలు వరద ముంపుకు గురైనట్టు అడిషనల్ డిస్ట్రిక్టు మేజిస్ట్రేట్ శ్రీ వి.ఎ. సింగాల్ తెలియజేశారు.

(మిగతా 3 వ పేజీలో)

1968 జులై 22 సోమవారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆషాఢ బహుళ ద్వాదశి
ద్వాదశి: సా॥ 1_10 మృగశిర: రా॥ 2_11
శేష వర్జ్యం: ఉ॥ 7_36 వరకు

• • •

1968 జులై 23 మంగళవారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆషాఢ బహుళ త్రయోదశి
త్రయోదశి: సా॥ 3_00 ఆరుద్ర: తె॥ 4_24
వర్జ్యం: సా॥ 11_22 నుంచి 1_07 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

అపురూప కళాలయం

విద్యాలయాల వెలుపల ప్రజల విజ్ఞానతృష్ణను తీర్చగల సంస్థలు గ్రంథాలయాలే. వాటితో సమానమైన ప్రాధాన్యం కలిగినవి వస్తుప్రదర్శనశాలలు. వివిధ దేశాలకు, వివిధ కాలాలకు చెందిన చిత్ర విచిత్ర వస్తువులను, కళాఖండాలను ఒక్కచోట చూసే అవకాశాన్ని ఇవి కలిగిస్తాయి. విజ్ఞాన వ్యాప్తికి ఇవి ఎంతైనా దోహదం చేస్తాయి

ఇండియాలో అతిప్రాచీనమైన వస్తు ప్రదర్శనశాల కలకత్తాలో 1814 లో స్థాపితమైన ఇండియన్ మ్యూజియం. దాని తర్వాత పెద్ద మ్యూజియంగా చెప్పదగింది 1855లో బొంబాయిలో నెలకొన్న విక్టోరియా అండ్ ఆల్బర్ట్ మ్యూజియం 1949 లో ఢిల్లీలో ఏర్పాటైన నేషనల్ మ్యూజియంకూడా గొప్ప పురావస్తుప్రదర్శన శాలగా ప్రసిద్ధి కెక్కింది.

ప్రాచీనతలో గాని, వస్తు బాహుళ్యంలో గాని అంత పెద్దది కాకపోవచ్చునేమోగాని, మరెన్నో విధాలుగా ప్రత్యేక విశిష్టతను గడించిన వస్తుప్రదర్శనశాల ఆంధ్రప్రదేశ్ రాజధానిలోని సాలార్ జంగ్ మ్యూజియం దాన్ని ప్రారంభించింది 1951 లోనే అయినా, ఈ స్వల్పకాలంలో అది పొందిన విశేషఖ్యాతికి దాని ప్రత్యేకతలే కారణం

సాధారణంగా మ్యూజియమ్‌లను స్థాపించడమేమి నిర్వహించడమేమి ప్రభుత్వాలకు, మునిసిపాలిటీలవంటి సంస్థలకు, వాటిని పోలిన పెద్ద పెద్ద సంస్థలకు మాత్రమే సాధ్యం కాగా, హైదరాబాదు మ్యూజియం ఒకే ఒకవ్యక్తి కృషి ఫలితమని తెలుసు కున్నప్పుడు అమిత ఆశ్చర్యం కలుగుతుంది, దానిలోని వస్తువుల సంఖ్య సుమారు 43 వేలట. వీటిలో భారత దేశంలో వివిధ ప్రాంతాలకు. వివిధ కాలాలకు చెందిన అపురూపశిల్ప, చిత్ర కళాఖండాలు, తదితర వస్తువులేకాక, చైనా, బర్మా, నేపాల్, పర్షియా ఫ్రాన్సు జర్మనీ, ఇటలీ మొదలైనదేశాలకు చెందినవికూడా వున్నాయి

స్వయంగా తాను వివిధ ప్రాంతాలకు, దేశాలకు వెళ్ళి, ఇతరులను పంపి, తెప్పించి, సేకరించి భద్రపరచడానికి సాలార్ జంగ్ ఒక జీవిత కాలాన్ని, కొన్నిలక్షల ధనాన్ని వెచ్చించారు. ఆయన విజ్ఞాన తృష్ణ అద్భుతావహం.

అమూల్య వస్తువులను సేకరించడం ఒక ఎత్తు; వాటిని భద్రపరచడం, ఆకర్షణీయంగా ప్రజోపయోగార్థం ప్రదర్శించడం మరొక ఎత్తు ఈ బాధ్యతను ప్రభుత్వం స్వీకరించింది దాని భవనం పురాతనమైనది కావడంవల్ల నూత్న భవన నిర్మాణానికి ప్రభుత్వం 42 లక్షల రూపాయలు మంజూరు చేసింది 1963 లో నూత్న భవనానికి శంకు స్థాపన శ్రీ జవహర్లాల్ నెహ్రూ చేతిమీదుగా జరిగింది. వచ్చే బుధవారంనాడు దాని ప్రారంభోత్సవం రాష్ట్రపతి జాకిర్‌హుస్సేన్ చేతిమీదుగా జరుగనున్నది.

మ్యూజియంల నిర్వహణ అతిక్లిష్టమైనది దానికి "మ్యూజియాలజి" పేరిట ఒక ప్రత్యేక శాస్త్రం వున్నది అమెరికా, యూరప్‌లలో ఈ శాస్త్రంలో అధునాతనమైన మార్పు లెన్నో వస్తున్నాయి వాటి నన్నిటిని పరిశీలించి సాలార్ జంగ్ మ్యూజియం నిర్వహణను, విస్తరణను కొనసాగించవలసి వున్నది. దురదృష్ట వశాత్తు ఈ మ్యూజియం నుంచి అమధ్య 49 అపురూప చిత్రకళా ఖండాలు మటుమాయమై పోయాయి ఈ విధంగా మన మ్యూజియంలు, దేవాలయాలు, ఇతర చారిత్ర స్థలాలు కడచిన ఒక శతాబ్దంలో ఎన్ని విలువైన కళాఖండాలను కోల్పోయాయో చెప్పలేము ఇటీవలే బొంబాయి మ్యూజియం నుంచి కొన్ని వెండివస్తువులు పోవడం దీనికి తాజా నిదర్శనం. ఇటువంటి చౌర్యాలు జరగకుండా రాష్ట్ర ప్రజలకు గర్వకారణమైన ఈ మ్యూజియంను సంరక్షించడం, దాని కీర్తిని ఇనుమడింపజేయడం దాని నిర్వాహకుల విధి.

పాడి పంటలు

మేలిరకపు విత్తనాలతో అధికోత్పత్తి సాధన

డాక్టర్
వై.ఆర్. మెహతా

జాతీయ విత్తనాల సంస్థ 1963 లో స్థాపించబడింది. మేలిరకపు విత్తనాలను ఉత్పత్తి చేయడానికి మూల బీజాలను ఉత్పత్తిచేసి. వాటిని నిలవచేసి రైతులకు సరఫరా చేసే సంస్థగా దీనిని భారత ప్రభుత్వం నెలకొల్పింది. ఈ సంస్థను ప్రారంభించిన తొలి దినాలలో మేలి రకపు సంకర విత్తనాలను ఉత్పత్తిచేసి రైతులకు సరఫరా చేయడం దీని ప్రధాన లక్ష్యంగా నిర్ణయింపబడింది, మొట్టమొదటి సారిగా ఈ సంస్థ సంకర మొక్క జొన్న విత్తనాల ఉత్పత్తికి పూనుకున్నది. తరువాత సంకరసజ్జ, జొన్న విత్తనాల ఉత్పత్తి ప్రారంభమైంది, ఈ సంకర విత్తనాల ఉత్పత్తి ప్రారంభమైనప్పటినుంచి రైతులపై వీటిప్రభావం ఎక్కువ కానారంభించింది.

జాతీయ విత్తనాల సంస్థ ప్రధానంగా, ఎక్కువగా వండే ఆహార ధాన్యాలకు సంబంధించిన సంకర విత్తనాల ఉత్పత్తికి స్థాపించబడినా అనేక కూరగాయల విత్తనాల ఉత్పత్తిని కూడా ఇది చేపట్టింది,

కార్యక్రమ విస్తరణ:

మేలిరకపు కూరగాయలకు సంబంధించిన మూల బీజాలను ఉత్పత్తి చేయడానికి పరిమిత పరిధిలో ఈ సంస్థ ఈ పని చేపట్టింది. మూల బీజాల నుంచి మేలిరకపు విత్తనాల ఉత్పత్తి చేయడానికి వివిధ రాష్ట్రాల వ్యవసాయ శాఖలు, ప్రైవేటు సంస్థలు ఈ కార్యక్రమాన్ని చేపట్టగలవు అయితే, ప్రజల నుంచి మేలిరకపు విత్తనాలకై ఎక్కువగా ఒత్తిడి రావడంచేత 1964_65 నుంచి పర్టిపై చేయబడిన విత్తనాల సరఫరాకై జాతీయ విత్తనాల సంస్థ వీటి ఉత్పత్తిని ప్రారంభించింది. ముఖ్యంగా పూసాసావని, బెండ, బోన్‌విల్, బటాణీ రకాల ఉత్పత్తి కాంట్రాక్టు పొందిన విత్తనాల ఉత్పత్తి దార్ల ద్వారా భారీ యెత్తున చేపట్టబడింది. వీటితో పాటు జాతీయ విత్తనాల సంస్థకు చెందిన హేంపూర్ (ఉత్తర ప్రదేశ్), నందికొట్కూరు (ఆంధ్ర ప్రదేశ్)లలోని మూల బీజ విభాగాల ద్వారా ఇతర రకాల మేలిరకపు కూరగాయల విత్తనాలు కూడా ఉత్పత్తి చేయబడుతున్నాయి.

కాలీఫ్లవర్ విత్తనాల ఉత్పత్తి:

ఆలస్యంగా కోతకువచ్చే పూగోబి విత్తనాలు ఇది వరలో హాలెండ్ దేశం నుంచి దిగుమతి చేయబడేవి. జాతీయ విత్తనాల సంస్థ 1964_65 లో ఆలస్యంగా కోతకువచ్చే స్నోబాల్ రకపు పూగోబి విత్తనాలు, 726 కిలోగ్రాములు 1965_66 లో 1250 కి.గ్రా. విత్తనాలు దిగుమతి చేసింది. ఈ విత్తనాలను వివిధ రాష్ట్రాల వ్యవసాయ శాఖలకు. ఇతరులకు సరసమైన ధరలకు సరఫరాచేయడం జరిగింది. ఈ విత్తనాలను ఏవిధమైన కత్తిలేకుండా సీలుచేసిన సంచులలో సరఫరా చేశారు. దీనితోబాటు ఆలస్యముగా కోతకువచ్చే పూగోబి విత్తనాల ఉత్పత్తికై తగిన చర్యలు తీసుకొనడం జరిగింది, 1965_66 లో మన దేశంలోనే 1,300 కి.గ్రా. మేలిరకపు పూగోబి విత్తనాలు ఉత్పత్తి చేయబడినవి అందుచేత 1966 లో విదేశాల నుంచి ఈ విత్తనాలను దిగుమతి చేసుకొనే అవసరం లేకపోయింది. 1966_67 లో 60 ఎకరాల నేలలో ఈ విత్తనాల ఉత్పత్తి ప్రారంభించబడింది, వీటిలో 25 ఎకరాల నుంచి 2,200 కి.గ్రా. మేలిరకపు విత్తనాలు లభించాయి, మన అవసరాలకు ఈ విత్తనాలు సరిపోతాయని అంచనా వేయబడింది.

మేలిరకపు విత్తనాల ఉత్పత్తిలో ప్రజల అవసరాలకు సరిపడేట్లు సాధ్యమైనంత తక్కువ కాలంలో తమ ఆర్థిక స్తోమత ననుసరించి ప్రజలకు సాధ్యమైనంత ఎక్కువగా మేలిరకపు విత్తనాలను సరఫరా చేయడమే జాతీయ విత్తనాల సంస్థ ధ్యేయం. ఈ లక్ష్యసాధనకు ఈ సంస్థ ఇదివరలో కంటే ద్విగుణీ కృతోత్సాహంతో పనిచేయగల దనడంలో సందేహం లేదు.

కొత్త రకం విత్తనాలు
కొల్హాపూర్ గ్రామసుని అనుభవం

మహల్యాడా అన్నది ఒక కుగ్రామం. మహారాష్ట్రలో కొల్హాపూర్ జిల్లాలో సహ్యాద్రి పర్వతాలలో దిగువ శ్రేణులలో వుంది. ఈ గ్రామం ఆ గ్రామానికి చెందిన శ్రీ రామ్‌జీ దోస్త్ పాటిల్ అన్న రైతు, 1967_68 సంవత్సరానికి రాష్ట్రస్థాయిలో పంట పోటీలో ప్రథమ బహుమతి. 2,500 రూపాయలు గెలిచినపుడు: వార్తా పత్రికలలో ఆ గ్రామం పేరు పతాక శీర్షికలలో ప్రచురింపబడింది. శ్రీ రామ్‌జీ దోస్త్ పాటిల్ వయస్సు 52 సంవత్సరాలు, ఎకరానికి 31,67 క్వింటాళ్ళ ధాన్యాన్ని ఈయన పండించారు.

రామ్‌జీ, వ్యవసాయంలో అదునాతన పద్ధతులు అనుసరించడంలో అధికాసక్తి కలవాడు. తాలూకా స్థాయిలో నిర్వహించబడే పోటీలలో ఈయనకు 1952 నుంచి వరుసగా ప్రథమ బహుమతి లభిస్తున్నది. ఆ జిల్లాలో ఈయన అందరిలోకి మొదట్లో మేలు రకం విత్తనాలను వాడాడు. విస్తరణ విషయాల అధికారి సహాయంతో ఈయన ఎకరానికి 73 మణుగులు ధాన్యాన్ని పండించారు. ఆగ్రామంలో మిగతవారు ఎకరానికి 35 మణుగుల ధాన్యానికి మించి పండించ లేకపోయారు.

"1945 లో నాకు నాలుగు ఎకరాలకన్న తక్కువ భూమి వుంది. దాని కింద సంవత్సరానికి 250 రూపాయలు ఆదాయం వచ్చేది: అప్పటి నుంచి నేను అనేక ఈతిబాధలకు లోనైనాను. ఆదాయం పెంచుకోడానికి వ్యాపారం చేశాను. అయితే, నాఆశ ఒకటే. ఎక్కువ ఆస్తి సంపాదించి. అధికంగా ఆర్జించాలన్నదే నాఆశ. కష్టపడి పనిచేయడం వలన, కొత్త రకం విత్తనాల వాడకం మూలంగాను. నేను అభివృద్ధి సాధించాను" అన్నారు రామ్‌జీ.

ఈ రోజున ఈయనకు 20 ఎకరాల భూమి వుంది. సంవత్సరానికి 23 వేల రూపాయల ఆదాయం వస్తున్నది. వరి, పంచదార చెరుకు, గోధుమ, కాయధాన్యాలు, బత్తాయిలు, కూరగాయలు మొదలైనవి ఆయన పండిస్తారు.

ఉత్తమ జాతి పశువుల ఉత్పత్తి – మద్రాసులో జరుగుతున్న కృషి

ప్రతి గృహస్థుకు అనుకూలవతిఅయిన సతి ఎంత అవసరమో ప్రతిరైతుకు మంచి ఆవు, మంచి ఎద్దు అంత అవసరమన్న సంగతి రైతులందరికి తెలిసినదే. మేలిరకమైన పశువులు దొరకడం అంత సులభమైన భంగతి కాదని కూడా వారికి తెలుసు. కనుకనే మద్రాసు రాష్ట్రంలోని కొందరు రైతులు తమ దొడ్లలోనే మేలిరకమైన పశువులను పెంచుకొనే పద్ధతులను నేర్చుకొంటున్నారు.

అశ్రద్ధగా పశువులను పోషించడంవల్ల ఏటేటా తమ రాష్ట్రంలో పశువులకు కలుగుతున్న బెడదలను మద్రాసురాష్ట్ర ప్రభుత్వం

డాక్టర్
యే జెళ్ల
రామకృష్ణ

పశువుల పోషణ శాఖవారు గమనించి పశువుల పెంపకం విషయంలో ఒక కొత్త ప్రయోగాన్ని చేసి చూడడానికి నిశ్చయించారు, అందుకు అనుగుణంగా మద్రాసు రాష్ట్రంలోని నాలుగు ముఖ్యమైన గ్రామాలలో సుమారొక యేడాది క్రిందట వారొక ప్రణాళికను అమలు జరిపారు. ఆ నాలుగింటిలో రెండు గ్రామాలలో రాష్ట్రప్రభుత్వ సహకార శాఖవారు, పశువుల పోషణ శాఖతో (ఆ విషయంలో) సహకరించారు.

పశువుల పోషణకు కొంత శాస్త్రవిజ్ఞానం అవసరం అంతేకాక. పశువులను పెంచే వారికి చాలా ఓపిక ఉండాలి ఇవన్ని ఉండగా. ఒక ఏడాదిన్నరలో మేలిరకం పశువులను తయారుచేయడం సాధ్యంకాదు, అయినప్పటికి మద్రాసు ప్రభుత్వంవారి ఆ కాలంలో అమలు జరిపిన ప్రణాళికలు సత్ఫలితాలిచ్చినందున, మరొక అయిదు గ్రామీణ ప్రాంతాలలో ఆ ప్రణాళికలను అమలు జరపాలని నిర్ణయించడం జరిగింది.

శేవలం కొన్ని కేంద్రాలను నెలకొల్పి అక్కడి పద్ధతులను రైతులను నేర్చుకొనమంటే సరిపోదు. కనుకనే పై కేంద్రాలలో అనుసరించబడే పద్ధతులవల్ల కలిగే సత్ఫలితాలను ఆయా కేంద్రాలలోని రైతులలో విరివిగా ప్రచారం చేస్తున్నారు.

ఈ పశువుల పోషణ సమస్య ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా వుంటుంది. అందుచేతనే ఆయా ప్రాంతాలలోని సమస్యలను పరిష్కరించడానికి వీలుగా ఆ నాలుగు కేంద్రాలు నెలకొల్పబడ్డాయి.

మద్రాసు రాష్ట్రంలో కావేరీ మైదానంలో వున్న తంజావూరు జిల్లాలో ఒక కేంద్రం నెలకొల్ప బడ్డది. అదివరి బాగా వండే ప్రాంతం. అక్కడ వర్షాలకేమీ కొరత వుండదు. కాని, అక్కడి రైతులను వేధించే సమస్యలు మరికొన్ని వున్నాయి.

పొలందున్నే ఎద్లు మరీ లావుగా వుంటే వాటి కాళ్ళు అక్కడి మెగాజి భూములలో దిగిపోతాయి. అలాకాక ఎద్లు మరీ తేలిగ్గా, సన్నగావుంటే అవి నాగలిని లాగలేవు. తంజావూరు జిల్లాలోని శాలియమంగలం అనే గ్రామంలో మద్రాసు పశుపోషణ శాఖ వారొక కేంద్రాన్ని నెలకొల్పారు. పశు

(మిగతా 4 వ పేజీలో)



హైదరాబాద్ సమీపంలోని రాజేంద్రనగర్‌లో కొత్తవరి వంగడాలపై ప్రయోగాలు జరుపుతున్నారు

సేద్యపు నీటి వినియోగం: అమెరికా విజయాలు

బెంగుళూరు–మైసూరు ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఉన్నతాధికారి ఒకరు అమెరికాలో వ్యవసాయ సమస్యలను పరిష్కరించుకోవడానికి పరిశోధనపై దృష్టి నిలిపి కృషిచేస్తున్న విధానం సర్వత్రా అనుసరింపదగినట్టిదని చెప్పారు.

వన్నెండు వారాలపాటు అమెరికాలో జరిపిన పర్యటనలో డెవలప్‌మెంటు కమిషనర్ శ్రీ జి. వి. కె. రావు అమెరికన్ వ్యవసాయ, నిర్వహణ పద్ధతులను పరిశీలించారు. కమతాల విస్తీర్ణం వంటి కొన్ని విషయాలలో కొన్ని వ్యత్యాసాలు వున్నప్పటికి అమెరికా వ్యవసాయ రంగంలోని అనేక ముఖ్య విషయాలను ఇండియాలో కూడా అనుసరించవచ్చునని చెప్పారు. ఫలితాల సాధనపై దృష్టి నిలిపి కృషి చేయడం, శాస్త్ర సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టడం, ఉత్సాహంతో పని చేయడం వంటిపద్ధతులను ఇండియాలో అనుసరించ వచ్చునన్నా రాయన.

ఇక్కడ జరిగిన ఒక ఇంటర్వ్యూలో శ్రీ రావు ఇల్లా చెప్పారు. అమెరికన్లు తమ సమస్యలను లక్ష్య దృష్టితో పరిష్కరించుకొంటుంటారు, వ్యవసాయంలో రైతులు, ప్రభుత్వం, విశ్వవిద్యాలయాలు కలిసి పరిష్కార మార్గాలను వ్యవసాయాభివృద్ధికి అద్భుతంగా ఉపయోగించుకొంటున్నారు.

శీతోష్ణ స్థితిగతులు, భూసారం సంతృప్తికరంగా లేని ప్రాంతాలలో సైతం అమెరికన్లు అద్భుతంగా పంటలు పండించగల్గుతున్నారు. వర్షపాతం కేవలం శీతాకాలంలో మాత్రమే 4_17 అంగుళాల వరకు మాత్రమే వుండే అరిజోనా, కాలిఫోర్నియా రాష్ట్రాలలో ఈ విషయాలను ఆయన గమనించినట్టు చెప్పారు. అక్కడి శీతోష్ణ స్థితిగతులు, భూములు ఇండియాలో అనేక ప్రాంతాలలో కంటె అధ్వాన్నంగా వుంటాయి.

అయితే అక్కడి రైతులు కష్టపడి పని చేయడం ద్వారాను, శాస్త్ర, సాంకేతిక సాధనాల ద్వారాను, ఎరువులు, క్రిమి సంహారక ఔషధాలు విరివిగా వాడడంద్వారాను సేద్యపు నీటిని పొదుపుగా వాడుకోవడం ద్వారాను ఒకనాటి ఊసర క్షేత్రాలను చక్కని పంట భూములుగా, పండ్ల తోటలుగా మార్చగల్గారు.

సహజ ఆధారాలు తగినంతగా లేవనుకొనే దావికంటే, భూములకు బాగా సత్తువ పెట్టడం, పరపతి, మార్కెటింగు సదుపాయాలను అభివృద్ధి పరచుకోవడం వంటి విషయాలలో అమెరికానుచూచి ఎన్నో గుణపాఠాలు నేర్చుకోవచ్చు. అన్నిటికంటె ముఖ్యమైనది గొప్పస్వప్నాలుకనడం,వాటిని నిజం చేసుకోవడానికి గట్టి కృషిచేయడం, అక్కడ నేర్చుకోవలసిన పాఠం.

అమెరికాలో నదీలోయ ప్రాజెక్టుల నిర్వహణలో అనుసరిస్తున్న పద్ధతులు మరింత ప్రశంసనీయమైనట్టివి, ఫెడరల్, రాష్ట్ర, మునిసిపల్ ప్రభుత్వాలు ప్రయివేటు పనివిమయదార్లకడబ్బుతో పనిచేయించి నిర్వహిస్తున్నాయి. మొదట ఇట్టి ప్రాజెక్టును తలపెట్టేది, నిర్మించేది, నిర్వహించేది ఫెడరల్ ప్రభుత్వమే. తరువాత దీని వ్యయాన్ని అరుభాగాలుగా విభజిస్తారు, (1) వరదల నిరోధం (2) సేద్యపు నీటి వనరులు (3) విద్యుచ్ఛక్తి (4) మత్స్య పరిశ్రమ (5) వన్య మృగరక్షణ (6) మునిసిపల్ పారిశ్రామిక వినియోగం. వరదల నిరోధం, మత్స్య పరిశ్రమ, వినోదం, వన్య మృగరక్షణ కార్యకలాపాలకయ్యే ఖర్చు కేంద్రప్రభుత్వమే భరిస్తుంది. పురపాలక సంఘాలు పరిశ్రమలు వినియోగించుకొనే విద్యుచ్ఛక్తి ఖర్చును వినియోగదారులు నుంచి వసూలుచేస్తారు. సేద్యపు నీటి వనరులకయ్యే ఖర్చు 40 సంవత్సరాల వాయిదాలలో వడ్డీ లేకుండా రైతులనుంచి వసూలుచేస్తారు.

అమెరికాలో శ్రీరావు గమనించిన మరొక అసక్తిదాయకమైన విషయం విద్యావేత్తలు, మేధావులు పరిశోధనలు జరపడం ద్వారానూ, తమ అభిప్రాయాలను వెల్లడించడం ద్వారాను, సమస్యలను విడదీసి చెప్పడం ద్వారాను వారు సమాజానికి తోడ్పడుతున్న విధానం మేధావులు ప్రభుత్వాధికారుల మధ్య సమ్మిళిత సంబంధాలున్నాయి. తత్ఫలితంగా సమాజంలో వస్తున్న మార్పు లేమిటో దేశశ్రేయస్సుకు ఎలాంటి విధానాలను అవలంబించవలసి వుంటుందో ప్రభుత్వం గ్రహించడానికి వీలుంటుందని ఆయన చెప్పారు.

"అమెరికన్ సమాజం మనవలెనే రకరకాల సమస్యలతో సంక్లిష్టమైనట్టిది. అయితే అది బయటి ప్రపంచంలో ఏమి జరుగుతున్నదో తెలుసుకోవాలన్న, చేతనైన సహాయం చేయాలన్న తత్వం గల స్నేహశీలురైన ప్రజలతో కూడిన సమాజం" అని చెప్పారు శ్రీ రావు

రైతులు. విద్యావేత్తలు, ప్రభుత్వాధికారులువంటి అన్ని వర్గాల అమెరికన్ ప్రజలు తనను ఎంతో ఆదరించారని. అప్యాయంగా అతిథ్యమిచ్చారని శ్రీ రావు చెప్పారు.

అమెరికాలో కర్షకులకు ప్రభుత్వం ద్వారా ఎట్టి సహాయం జరుగుతున్నదీ పరిశీలించే నిమిత్తం మార్చి నుంచి మే వరకు అక్కడ పర్యటించి వచ్చిన నల్గురు రాష్ట్ర ప్రభుత్వాల అధికారులలో శ్రీ రావు ఒకరు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ డైరెక్టరు డాక్టర్ టి. వి. రెడ్డి కూడా ఈ బృందంలో ఉన్నారు. అమెరికా అంతర్జాతీయ సహాయ సంస్థ (యు. ఎస్. ఎ. ఐ. డి.) ఆధ్వర్యాన భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో వీరి పర్యటన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంచుకొన్న అధికారులు తమ తమ రాష్ట్రాలలో వ్యవసాయోత్పత్తులు, అభివృద్ధి కార్యక్రమాలలో సన్నిహిత సంబంధం గలవారు, మైసూరు, ఆంధ్ర ప్రదేశ్‌లో యు. ఎస్. ఎ. ఐ. డి. సహాయంతో అమలు జరుగుతున్న వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలలో అమెరికన్ వ్యవసాయ నిపుణులు తోడ్పడుతున్నారు,

శ్రీ రావు వాషింగ్టన్‌లో ఒక నెలరోజుల పాటు ఉండి అక్కడి ప్రభుత్వ వ్యవసాయ శాఖ తాలూకు వివిధ ఏజెన్సీలు పనిచేస్తున్న తీరు తెన్నులు పరిశీలించారు. తరువాత ఈయన మిసిసిపీలో రైతుల హోం అడ్మిని స్ట్రేషను పనిచేసే విధానాన్ని గమనించారు. ఈ సంస్థపేద రైతులకు పరపతి సౌకర్యాలు కల్గిస్తుంది. తరువాత శ్రీ రావు టి. వి. ఏ. మజిల్‌షోల్స్ ఎదువుల. వ్యవసాయాభివృద్ధి కేంద్రాన్ని సందర్శించారు. టెనెసీ విశ్వవిద్యాలయాన్ని, డెన్వర్ (కలరాడో) లోని భూసార రక్షణ బ్యూరో చీఫ్ ఇంజనీర్ కార్యాలయాలను కూడా ఈయన సందర్శించారు. అరిజోనా, కాలిఫోర్నియాలలో భూసార, నీటి వనరుల నిర్వహణ విషయాలను పరిశీలించే నిమిత్తం శ్రీ రావు ఆ రాష్ట్రాలకు వెళ్ళారు. హవాయిలోని ప్రాక్శిక్షణ కేంద్రం సందర్శించడంతో ఈయన అమెరికా పర్యటన సమాప్తమైంది.

అరుంధతీయ జాతీయ సంక్షేమ సంఘం

హైదరాబాద్, జులై 21— ఆంధ్రప్రదేశ్ అరుంధతీయ జాతీయ సంక్షేమ సమాజం అధ్యక్షులుగా శాసనసభ్యులు శ్రీ ఎం. బి. రాజారావు ఎన్నికయ్యారు. ఆ సమాజం సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది.

శాసనసభ్యులు శ్రీ వి. రామారావు కార్యదర్శిగాను, శ్రీ నోబెల్ వందనం సంయుక్త కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు.

నూతన వ్యవసాయ విశ్వవిద్యాలయం

మైసూరు రాష్ట్రంలో హెబ్బల్ అనేచోట సుందర పరిసరాలలో ఏర్పాటైన వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణలో జూన్‌మూడవ తేదీన ప్రత్యేకసమావేశం ఒకటి జరిగింది. ఆ ప్రాంతానికి చెందిన అభ్యుదయ కర్షకుడు శ్రీ కె. ఎల్. శ్రీహరి ఈ విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీ సి. యల్. లక్ష్మణయ్యకు లాంఛన ప్రాయంగా వెయ్యి రూపాయలు ఈ సమావేశంలో బహూకరించారు.

బెంగుళూరు దక్షిణాసగల తమ కమతంలో, వర్షంపై ఆధారపడుతూ కొన్ని సంవత్సరాలుగా రాగిపంట పండిస్తూ ఉన్నారు శ్రీశ్రీహరి. సగటున ఎకరానికి మూడుక్వింటాలు పలసాయం కూడా లభిస్తుందేది కాదు. కాని దరిమిలా శ్రీలక్ష్మణయ్య పరిశోధనలుజరిపి సృష్టించిన "కావేరి రాగి" విత్తనాలను ఉపయోగించారు. ఫలితంగా ఎకరానికి సగటున ఎనిమిదిక్వింటాలు దిగుబడి సాధించగలిగారు. వెయ్యి రూపాయలను ఆ శాస్త్రవేత్తకు బహూకరిస్తూ శ్రీ శ్రీహరి వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధనకు శాస్త్రవేత్తలు చేస్తున్న కృషిని కొనియాడారు.

మన దేశంలోని ఏడు వ్యవసాయ విశ్వవిద్యాలయాలలోనే సరికొత్తగా ఏర్పాటయినది ఈ హెబ్బల్ లోనిదే. (అన్నిటికంటే మొట్టమొదటిది సంతనగర్‌లో ఏర్పాటయినది.) దీనికి 1964 ఆగస్టు 21 వ తేదీన అప్పటి ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ ప్రారంభోత్సవం జరిపారు. హెబ్బల్, ధార్వాడ్‌లలోని వ్యవసాయ కళాశాలలు రెండు, హెబ్బల్‌లోని పశువైద్య కళాశాల, వాటికి సంబంధించిన ప్రయోగ కేంద్రాలు 34. పరిశోధనలకు సంబంధించిన పథకాలు 41, 1965 అక్టోబర్ ఒకటవ తేదీనుంచి ఈవిశ్వవిద్యాలయం నిర్వహణ క్రిందకు వచ్చాయి.

ఈ విశ్వవిద్యాలయం అధీనంలోగల కళాశాల లన్నిటిలోను ఉన్న మొత్తం స్థానాలలో 80 శాతం కర్షక కుటుంబాలకోసం ప్రత్యేకిస్తారు. శిక్షణాకాలంలో అది నుంచి అంతంవరకు అధ్యాపనసరమైన అధ్యయనం పట్ల, వ్యవసాయ విస్తరణ కృషిపట్ల అత్యధిక శ్రద్ధ చూపడమవుతుంది. కొన్ని కొన్ని పంటలకు సంబంధించిన సాంద్ర వ్యవసాయ విధానాలలోను, ట్రాక్టర్లు చేత లాగించే వేర్వేరు పరికరాలను ఉపయోగించడంలోను, భూసార రక్షణ ఇంకా తదితర అంశాలలోను. రైతులకు మూడేసి నెలలపాటు ఈ విశ్వవిద్యాలయాలలో తర్ఫీదు ఇస్తారు, ఇదికాక వేర్వేరు పోలాల ఎనులలో దాదాపు రెండేసి వారాలపాటు శిక్షణ కూడా ఇస్తారు.నాట్లు మొదలవడానికి సరిగా ముందు ఎన్నికచేసిన కొన్ని ప్రాంతాలలో గ్రామస్థాయిన, శిక్షణాసౌకర్యాలు కూడా ఉండేవిధంగా వ్యవసాయోత్పత్తి కోసమై శిబిరాలను ఏర్పాటుచేస్తూ ఉంటారు. ఒక్కొక్క పంటను పండించే ఉత్తమ విధానం ఏమిటి? ఆ పంట పండించడానికి ఏయే నడుకు సామగ్రులను ఎంతెంత ఏ విధంగా ఉపయోగించాలి అన్న అంశాలను రైతాంగానికి ప్రత్యక్షంగా ఎరుక పరచడానికై ఈ శిబిరాలు ఏర్పాటవుతూ ఉంటాయి.

తుంగభద్ర ప్రాంతంలోని రైతాంగం 1966_67 లో సుమారు 13,000 ఎకరాలలో మేలిరకం మొక్కజొన్న మొదటిసారిగా పండించడానికి ఈ విశ్వవిద్యాలయం తోడ్పడింది. 28,000 టన్నుల మొక్కజొన్నలూ. 80,000 టన్నుల ఎళ్ళగ్రాసము లభించాయి, ప్రోత్సాహకరమైన ఈ ఫలితాలను గమనించి, బెంగుళూరు జిల్లాలో దాదాపు 22,000 యకరాల విస్తీర్ణంలో. హెచ్చు ఫలనాయాన్ని చ్చే వరి, జొన్న, మొక్కజొన్న, రాగి పైరులను, కూరగాయలను పండించేట్టు చూడడానికి పథకాన్ని ఈ విశ్వవిద్యాలయంవారు తలపెట్టారు.

పశువులకవసరమైన వైద్య సహాయం అందుబాటులో లేని ప్రదేశాలకు ఆ సౌకర్యం కల్పించడానికి పశువైద్య విద్యార్థులకు అభ్యాసపూర్వకమైన శిక్షణ ఇచ్చేందుకు గాను ఇటీవల సంచార వైద్యశాలలను ఏర్పాటుచేశారు. ఇందుకు మొదటి మెట్టుగా కావలసిన మందులు, పరికరాలు అన్నిటినీ అమర్చిన రెండు మోటారు శకటాలను సన్నద్ధంచేశారు, అనారోగ్యానికి గురిఅయిన పశువులకు చికిత్స చేయడంతోపాటు ఈ సంచార పశువైద్యశాలలు, ఆయా ప్రాంతాలలోని పశువులకు ఏవైనా వ్యాధులు సోకుతున్నాయో లేదా సోకే ప్రమాదం ఉన్నదో దర్యాప్తు జరిపి తెలుసుకోడానికి తోడ్పడతాయి.

ఈ విశ్వవిద్యాలయానికి అవసరమైన ధనసహాయం ప్రధానంగా మైసూరు రాష్ట్రప్రభుత్వంనుంచి లభిస్తున్నా కేంద్రప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వశాఖ భారత వ్యవసాయ పరిశోధనామండలి, అమెరికాకుచెందినఅంతర్జాతీయ సహాయకసంస్థకూడా ఉదారంగానే విరాళాలిచ్చాయి.

వ్యవసాయ సూచికకు అనుగుణ్యంగా జాతీయ ఫార్ములా

అమలుకై బందరులో కార్మికులసభ సూచన

("ఆంధ్రజ్యోతి" ఎతినిది)

బందరు, జులై 21— ఢిల్లీలో ప్రవాని ఇంటిముందు జరిగిన "ధార్నా"ను బలపరుస్తూ ఎన్.జి.ఓ. లు, నాలుగవ తరగతిఉద్యోగులు, డ్రయివర్లు ఎన్. జి. ఓ. ల అసోసియేషన్‌హాలులో మొన్న జరిపిన సమావేశంలో తీర్మానించారు.

సభకు సంఘం ప్రెసిడెంటు శ్రీ పి. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. తూర్పు కృష్ణాజిల్లా ఎన్.జి.ఓ.ల సంఘం కార్యదర్శి శ్రీ సోమయాజులు "ధార్నా" ఉద్దేశాలను వివరిస్తూ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించారు.

యూనియన్ నాయకులమీద వచ్చిన నేరారోపణలను ఉపసంహరించవలెనని కరవు భత్యం పెంపుదల విషయంలో వ్యయసూచికకు అనుగుణ్యంగా జాతీయ

ప్రతిపక్షాల సూచనను ప్రధాని తిరస్కరించ గలరట

సీనియర్ మంత్రులతో చర్చలు జరిపిన తర్వాత శ్రీమతి ఇందిర ఈనిర్ణయం గైకొన్నట్టు వార్త

న్యూఢిల్లీ, జులై 20—

పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేయాలన్న రష్యా నిర్ణయం పట్ల విచారాన్ని వ్యక్తపరుస్తూ పార్లమెంటు ఒక తీర్మానం ఆమోదించాలని కోరుతూ నాన్-కమ్యూనిస్టు ప్రతిపక్షాలు చేసిన సూచనను తిరస్కరించాలని ప్రధాని నిర్ణయించినట్టు తెలియ వచ్చింది.

మంత్రివర్గంలోని సీనియర్ సభ్యులతో చర్చలు జరిపినతర్వాత ఆమె ఈ నిర్ణయానికి వచ్చినట్టు తెలియ వచ్చింది.

తన నిర్ణయాన్ని పి. ఎన్. పి. నాయకుడు శ్రీ నాథ్‌పాయ్‌కి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తెలియజేయవచ్చు ననుకుంటున్నారు.

సోవియెట్ యూనియన్ నిర్ణయాన్ని ఇండిస్తూ నాన్ కమ్యూనిస్టుపార్టీలు ప్రతిపాదించే తీర్మానాన్ని అంగీకరించరాదన్న ప్రభుత్వం నిర్ణయాన్ని కాంగ్రెసు పార్లమెంటరీ కార్యవర్గం సమావేశంలో ప్రధాని తెలియజేయవచ్చు. (యు.ఎన్.ఐ.)

ఆర్థిక శాఖల పునర్వ్యవస్థీకరణ

పరిపాలనా సంస్కరణల సంఘం నివేదిక ప్రధానికి సమర్పణ

న్యూఢిల్లీ, జులై 20—పరిపాలనా సంస్కరణల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. హనుమంతయ్య నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొని ఆర్థిక పరిపాలనపై పరిపాలనా సంస్కరణల సంఘం నివేదికను అంద చేశారు.

ఆర్థిక మంత్రిత్వశాఖలను, డిపార్టుమెంట్‌లను ఎలా పునర్వ్యవస్థీకరించాలో 150 పేజీల కల ఈ నివేదికలో పొందుపరచారు.

ఈ నివేదికను రేపు విడుదల చేయగలరని అనుకుంటున్నారు.

ఇది పూర్తి అయిన తర్వాత పరిపాలనా సంస్కరణల సంఘం ప్రభుత్వ యంత్రాంగానికి సంబంధించి మాత్రమే నివేదిక సమర్పించవలసి వుంటుంది. ఇందుకు ఈ సంఘానికి కనీసం రెండు మాసాలు పట్టవచ్చునని అనుకుంటున్నారు.

కేంద్రప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

తమపార్టీ బలపర్చదని మద్రాసు ముఖ్యమంత్రి ప్రకటన

మద్రాసు, జులై 20 — పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేయడానికి రష్యా నిర్ణయంపై కేంద్ర ప్రభుత్వంపై తెచ్చే అవిశ్వాస తీర్మానాన్ని ద్రవిడమున్నేత్ర కజగం పార్లమెంటరీ పక్షం బలపర్చబోదని ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నేడిక్కడ చెప్పారు.

ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చినవెంటనే పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన పై విషయం చెప్పారు. అదేవిధంగా రష్యా తమకు ఇండిస్తూ తెచ్చే తీర్మానాన్ని కూడా బలపర్చబోమని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర కొత్త అభివృద్ధి మండలి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 21— రాష్ట్ర అభివృద్ధి మండలిని ప్రభుత్వం పునర్నిర్మాణం చేసింది.

ఆ మండలిలో ఈ క్రింది వారు సభ్యులుగా ఉంటారు :

ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు ఇరిగేషన్, పంచాయతీరాజ్, అనుకట్ట అభివృద్ధి శాఖల రెవిన్యూబోర్డు సభ్యులు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి, ఆహారం, వ్యవసాయ శాఖ ప్రభుత్వ కార్యదర్శి, ఆర్థిక శాఖ కార్యదర్శి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, పబ్లిక్ వర్క్సు శాఖ కార్యదర్శి, వ్యవసాయ శాఖ డైరెక్టర్, కోఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రార్, పరిశ్రమల శాఖ డైరెక్టర్, మేజర్ ఇరిగేషన్, జనరల్ శాఖ చీఫ్ ఇంజనీరు, ప్రణాళిక, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి (కార్యదర్శి) సభ్యులు.

ఖమ్మంలో విద్యుదాఘాతాలకు ఇద్దరి మరణం

ఖమ్మం, జులై 21— పట్టణంలోని జూబిలీక్లబ్ దగ్గర జులై 18 వ తేదీ ఉదయం ఒక గేదె ఎలెక్ట్రిక్ స్తంభానికి బలంగా పాతినపైర్‌ను రాసుకొనగా విద్యుదాఘాతంతగిలి చచ్చిపోయింది.

తర్వాత సరసమ్మ అను నలభైయేళ్ళ వయస్సుగల శ్రీ ఆ గేదెను లేవగొట్టడానికి ప్రయత్నించగా ఆమె కూడా విద్యుదాఘాతానికి లోనై మరణించింది. పోస్ట్‌మార్టమ్ కోసం హెడ్‌క్వార్టర్స్, అనుపత్రికి కళేబరాలను పంపారు.

కాగా, దానవాయిగూడెంకు చెందిన వాడై, కూలిచేసుకొని బ్రతుకుతున్న సుమారు 30 యేళ్ళ వయస్సుగల ఒకవ్యక్తి రికాబ్ బజార్ హైస్కూల్ దగ్గర ప్రమాదవశాత్తు ఎలెక్ట్రిక్ స్తంభానికి కట్టిన లీగసు పట్టుకోగా, విద్యుదాఘాతం తగిలి మరణించాడు. పోస్ట్‌మార్టమ్‌కోసం శవాన్ని హెడ్‌క్వార్టర్స్ అనుపత్రికి పంపారు.

ఖమ్మంలోని ఎలక్ట్రిక్ లైన్స్‌ను తనిఖీ చేయించి, విద్యుదాఘాతాలవల్ల ప్రాణాలు కోల్పోవడాన్ని నివారించాలని స్థానిక ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

మధ్యప్రదేశ్‌లో పార్టీ మార్చిన కాంగ్రెసు శాసన సభ్యులు

అయిదుగురిని తిరిగి చేర్చుకోడానికి కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమ్మతి

న్యూఢిల్లీ, జులై 20—మధ్యప్రదేశ్‌లో గత సంవత్సరం శ్రీ గోవిందనారాయణ సింగ్‌తోపాటు కాంగ్రెసుపార్టీ నుంచి విడిపోయిన వారిలో అయిదుగురు శాసనసభ్యులను కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నేడు తిరిగి పార్టీలో చేర్చుకున్నది.

వీరిలో నలుగురు గత కొద్దివారాలుగా అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీలో కలసి ఓటు చేస్తున్నారు.

వారికి తిరిగి కాంగ్రెసులో చేర్చుకోవలసిందిగా మధ్యప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ, పి.సి.సి.లు సిఫారసు చేసినవి. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప అధ్యక్షతన పార్లమెంటరీ బోర్డు సమావేశం స్వల్ప వ్యవధి నోటీసులో జరిగింది. ఈ బోర్డులో ఎనిమిదిమంది సభ్యులలో [illegible] శ్రీ మురార్జీదేశాయిలతో సహా అయిదుగురు హాజరైనారు.

అయితే తిరిగి కాంగ్రెసులో చేరినవారు మధ్యంతరం ఎన్నికలు జరిగితే ఆ ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ టిక్కెట్లు పొందడానికి వారు అర్హులు కారని, అంతేగాకుండా వారిని మంత్రివర్గాలలోకి తీసుకోనరాదని కూడా ఈ బోర్డు పునరుద్ఘాటించింది.

కాంగ్రెసు పార్టీలో తిరిగి చేర్చుకొనబడిన సభ్యులు శ్రీయుతులు దుంకార్‌సింగ్, మహాపాల్‌సింగ్, అనూప్‌సింగ్, కాశీబరట్ శేఖర్‌సింగ్‌గైన్ జగన్నాథసింగ్.

కాంగ్రెసు కమిటీ అధ్యక్ష పదవి

డాక్టర్ శంకర్ దయాళ్ శర్మచే రాజీనామా సమర్పణ

భోపాల్, జులై 20— ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ నిన్న ఇక్కడ జరిగిన ఏ. పి. పి. సి. కార్యవర్గ సమావేశంలో మధ్యప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్ష పదవికి తమ రాజీనామాను లాంఛనంగా సమర్పించారు.

అధ్యక్ష పదవి కొత్తగా ఎవరినైనా ఎన్నిక చేసే వరకు సెప్టెంబర్ మొదటివారం వరకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవిలో కొనసాగవలసిందిగా డాక్టర్ శర్మ రాజీనామాను అంగీకరిస్తూ, పి.సి.సి. కార్యవర్గం కోరింది.

రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై కూడా ఒక తీర్మానాన్ని కార్యవర్గం ఆమోదించింది.

వరంగల్లు ప్రాంతీయ ఇంజనీరింగ్ కాలేజి

మరి రెండు పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు ప్రారంభించడానికి కేంద్రం అనుమతి

వరంగల్లు, జులై 20— వరంగల్లు ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచి కెమికల్ ప్లాంట్ ఇంజనీరింగ్, ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్‌లలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చింది.

దీనితో వందమంది విద్యార్థులను చేర్చుకొనే వీలుగల నది పట్టెట్టులలో పోస్టుగ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ కోర్సులకు పోటీకర్యాలకలపు, ఈ కోర్సులను ప్రవేశ విజ్ఞాన సమితి సహాయ కార్యక్రమం క్రింద ఈ కోర్సును నిర్వహిస్తున్నారు.

పరిశ్రమలను ఈ సంస్థకు మరింత సన్నిహితంచేసి, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కాలేజీలో విద్యార్థులను తయారు చేయాలన్నదే పరిశ్రమల సంబంధమైన పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను ప్రారంభించడంలో ముఖ్యోద్దేశ్యమని కాలేజి ప్రిన్సిపాల్ చెప్పారు.

హానోయ్‌పై పూర్తిగా దాడుల నిలుపుదలకు జాన్సన్ వైముఖ్యం

హానలులూ, జులై 20—

ఉత్తర వియత్నాంపై తమ విమాన దాడులను నిలుపుదల చేయడానికి ప్రెసిడెంట్ జాన్సన్ విధించిన షరతులను హానోయ్ నిరాకరించినట్లేనని నిన్న ఇక్కడ అమెరికా అధికార వర్గాలు తెలియజేశాయి.

ప్రెసిడెంట్ జాన్సన్, దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్ గుయెన్ వాన్‌థియూ ఇక్కడ సమావేశమై వియత్నాంలో తీసికొనవలసిన కొత్త సైనిక చర్యల గురించి చర్చిస్తుండగా అమెరికా అధికారులు ఇట్టి అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

ఉభయ నాయకులు యుద్ధ చర్యలను గురించి మాత్రమే కాక శాంతి సమస్యలనుకూడా చర్చించినట్టు తెలుస్తున్నది.

ఉత్తర వియత్నాంపై దాడులను పూర్తిగా నిలుపుదల చేయడానికి ప్రెసిడెంట్ జాన్సన్ సంసిద్ధంగావున్నాడన్న వదంతులను అమెరికా అధికారులు ఖండించడం చేశారు.

పారిస్ శాంతి చర్చలలో ఉత్తర వియత్నాం పైఖరి నిర్మొహంగా మొండితనంతో కూడినదిగా వున్న కారణంగా బాంబుదాడులకు స్వస్తిచెప్పే సమస్య ఉదయించలేదని వారు అన్నారు.

హానోయ్ తన పక్షాన సుహృద్భావ పూర్వక చర్యలను తీసికొన్నపక్షంలో బాంబు దాడులను విరమించాలన్న ప్రెసిడెంట్ జాన్సన్ పైఖరిలో మార్పులేదని కూడా వారు పేర్కొన్నారు.

సైగాన్‌లో ప్రస్తుతం పోరాటం ఆగిపోవడాన్ని, విప్లవనిక మండలంలో సంక్షోభం విలిచిపోవడాన్ని యుద్ధాన్ని పరిమితం చేయడానికి కమ్యూనిస్టులు ప్రయత్నిస్తున్నారనడానికి నిదర్శనాలు కాకూలవని ఉభయ నాయకులు అభిప్రాయపడ్డారు.

మాస్కో ఆహ్వానానికి ప్రాగ్ అంగీకారం?

ప్రాగ్, జులై 20—చెకోస్లొవాకియాలో పరిణామాలను గురించి చర్చలకు సోవియెట్ నాయకుల ఆహ్వానాన్ని చెకోస్లొవాకియా నాయకులు ఆమోదించే సూచనలు కనవస్తున్నవి.

చెకోస్లొవాకియా నాయకులను మాస్కో ఆహ్వానించినట్టు ప్రాగ్ రేడియో నేడు ప్రసారం చేసింది ప్రాగ్ వార్తా పత్రికలు నేటి ఉదయం మాస్కో ఆహ్వానాన్ని గురించిన వార్తను ప్రచురించలేదు.

ఈ ఆహ్వానాన్ని చెకోస్లొవాకియా నాయకులు ఆమోదించడానికి నిర్ణయిస్తే తప్ప ప్రాగ్ రేడియో ఈ వార్తను ప్రసారం చేయదని పరిశీలకులు భావిస్తున్నారు.

రైలులో క్యాష్ బాక్సుల దోపిడీకి విఫల యత్నం

—బొంబాయి సమీపంలో సంఘటన

బొంబాయి, జులై 21—

డెహ్రాడూన్ నుంచి ఇక్కడకు వస్తున్న ఎక్స్‌ప్రెస్ బ్రేక్‌వ్యాన్ నుంచి రైల్వే క్యాష్‌బాక్సులను దోపిడీ చేయడానికి ఇద్దరు దుండగులు నిన్న తెల్లవారుఝామున విఫలయత్నం చేశారు.

ఆ ఎక్స్‌ప్రెస్ రైలు నిన్న తెల్లవారుఝామున నాలుగన్నర గంటలకు పాలిఘర్ నుంచి బయలుదేరి బొంబాయి వస్తున్నది. బొంబాయికి అరవై మైళ్ళ దూరంలో ఈ స్టేషన్‌వున్నది. పాలిఘర్ నుంచి రైలు బయలుదేరగానే ఇద్దరు వ్యక్తులు చెరొక వైపునుంచి గార్డు పెట్టెలోకి ఎక్కారు. దీనిలో గార్డు ఒక్కరే వున్నారు.

వారు గార్డుపై దాడిచేసి, కాళ్లుచేతులు కట్టి, దుప్పటిలో ముఖాన్ని కప్పివేసి, అ వ్యాన్‌లోనే వున్న డాగ్‌బాక్స్‌లో పడవేశారు.

ఆ బ్రేక్‌వ్యాన్‌లో పశ్చిమ రైల్వేకు చెందిన ఇరవై నగదు పెట్టెలున్నాయని, వాటిలో అయిదు లక్షలకుపైగా డబ్బు వున్నదని అధికారులు తెలిపారు.

బ్రేక్‌వ్యాన్ కాళం చెవిని తమకు ఇవ్వమని దుండగులు ముందు గార్డు శ్రీ భాస్కరంతర్ ఉపాధ్యాయను అడిగారు. అయితే అందుకు గార్డు అంగీకరించలేదు.

తుదకు దొంగలు గార్డు పెట్టెలోని కొన్ని నగదు సంచులను తీసుకొని గార్డు పెట్టెకు బ్రేక్ వ్యానుకు మధ్యగల చెక్కలను వగలగొట్టి బ్రేక్ వ్యానులోనికి దూరబడ్డారు వారికి అక్కడ ఇరవై క్యాష్‌బాక్సులు కన్పించాయి. వాటిలో ఒకపెట్టెను వగలగొట్టడానికి వారు యత్నించారు. దానికిగల ఒక కాళాన్ని వగలగొట్టగలిగారు. కాని రెండవ కాళాన్ని వగలగొట్టలేకపోయారు. దానిలో ఆ పెట్టెను వదలి, రెండవ పెట్టెను బద్దలు గొట్టడానికి దుండగులు యత్నించారు.

రెండవ పెట్టెకు వున్న మూడు బోల్టులను తొలగించారు. నాలుగవ దానిని వారు తొలగించబోతుండగా రైలు వేగం తగ్గి ద్రారవిరి స్టేషన్ అవుటర్ సిగ్నల్ వద్ద ఆగింది. ఈ స్టేషన్ బొంబాయికి 25 మైళ్ళ దూరంలోవున్నది. పరి రెండు నిమిషాలలో స్టేషన్‌కు రైలు చేరనున్నట్టు గ్రహించిన దొంగలు తమ ప్రయత్నాన్ని విరమించి రైలు నుంచి దూకి చీకట్లో పారిపోయారు.

పెట్టెలను వగలగొట్టడానికి దుండగులు చేసిన యత్నం సుమారు గంటసేపువట్టింది. రైలు ప్రయాణం చేస్తున్నందున ఈ విషయం డ్రయివరుకు గాని, ఇతర ప్రయాణీకులకుగాని తెలియలేదు.

రైలు బొరీవ్లీ స్టేషన్ ప్లాటుఫారంకు చేరగానే, హామూలుగా బయటకు రావలసిన గార్డు రాలేదు.

స్టేషన్ అధికారులకు ఏమైనా వర్తమానం గాని, ఉత్తరాలు గాని వున్న పేమో తెలుసుకొనడానికి ఒక రైల్వే పోర్టర్ గార్డువ్యాన్ వద్దకు వెళ్ళారు. డాగ్ బాక్స్ నుంచి మూలుగు వినిపించడంతో పోర్టర్ సహాయం కోసం కేకలు పెట్టారు. ప్లాట్‌ఫారంపై వున్న రైల్వే పోలీసులు ఆర్.పి.ఎఫ్ దళంవారు గార్డువ్యాన్ వద్దకు వెళ్ళి, గార్డు కాళ్లు చేతికి కట్టివున్న తట్లను విప్పారు. ఆ తరువాత ఎక్స్‌ప్రెస్ రైలు బొంబాయి సెంట్రల్ స్టేషన్‌కు చేరుకొన్నది.

బ్రేక్‌వ్యాన్‌లో వస్తువు లేమీ పోలేదని రైల్వే అధికారులు తెలియజేశారు.

గార్డు ధైర్యానికి, విధి నిర్వహణకు గుర్తింపుగా పశ్చిమ రైల్వే అధికారులు ఆయనకు వంద రూపాయలు బహుమతి నిచ్చారు.

పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ అధ్వర్యంలో దర్యాప్తు జరుగుతున్నది.

బ్రేక్‌వ్యాన్ కాళం దొంగల చేతిలో పడివుంటే, వారు నగదు పెట్టెలన్నీ బయటకు పడద్రోసి, తరువాత వాటిని వగలగొట్టడానికి అవకాశం వుండేదని అధికారులు చెప్పారు.

ఎస్. ఎస్. పి. నాయకత్వంలో "సంక్షోభం"

పార్టీ ప్రత్యేక మహాసభ జరపాలని శ్రీ జోషి సూచన

న్యూఢిల్లీ, జులై 21— ఎస్. ఎస్. పి. నాయకత్వంలో ప్రస్తుతం వున్న సంక్షోభం గురించి చర్చించడానికి పార్టీ జాతీయ మహాసభను ప్రత్యేకంగా ఏర్పాటుచేయాలని సంయుక్తసోషలిస్టు పార్టీ చైర్మన్ శ్రీ ఎస్. ఎం. జోషి నేడు కోరారు.

ఈ ప్రతిపాదనను ఎస్.ఎస్.పి. జాతీయ [illegible] సమావేశమయినప్పుడు చర్చిస్తుంది.

ఇటీవల పార్టీ కార్యదర్శి శ్రీ రామ్ సేవక్ యాదవ్ తనపై బాహాటంగా దాడి చేయడంతో డాక్టర్ లోహియా నిర్యాణం అనంతరం ఏర్పడిన "సమష్టి నాయకత్వం" పూర్తిగా రద్దు అయినదనే అభిప్రాయాన్ని శ్రీ జోషి వ్యక్తపరచారు.

బరోడా మాజీ మహారాజా మృతదేహం

బొంబాయి నుంచి విమానంలో అహ్మదాబాద్‌కు తీసుకొని రాక

అహ్మదాబాద్, జులై 21— మహారాజా ప్రతాప్‌సింగ్‌రావు గైక్వాడ్ మృతదేహాన్ని నేడు బొంబాయి నుంచి ఇక్కడకు ఇండియన్ ఎయిర్ లైన్స్ విమానంలో తీసుకొని వచ్చారు.

స్వర్గీయ మహారాజా కుమారులు, మహారాణి శాంతాదేవి, మృతదేహం వెంట వున్నారు.

మృతదేహాన్ని తరువాత ఇక్కడ ప్రజల దర్శనార్థం ఎత్తయిన వేదికపై వుంచారు. గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్, కేంద్ర సమాచార మంత్రి శ్రీ కె. కె. షా ప్రభృతులు శవపేటికపై పుష్పగుచ్ఛాలు వుంచి, అంజలి ఘటించారు.

తరువాత మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం కారులో బరోడా తీసుకొని వెళ్ళారు.

తొగురుపేట ప్రాజెక్టు

నాలుగవ ప్రణాళికలో చేర్చాలని శ్రీ రత్న సభాపతి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 21—శాసనసభ్యుడు శ్రీ బి. రత్నసభాపతి నిన్న ముఖ్యమంత్రిని, ఇరిగేషన్ మంత్రిని కలుసుకొని కడప జిల్లా నిడిగేపేట తాలూకా మాధవరం గ్రామానికి గ్రామీణ విద్యుద్దీపశక్తి సరఫరాన్ని విస్తరింపజేయాలనివిజ్ఞప్తి చేశారు.

ఈ ప్రణాళికలోను దానిని చేపట్టగలమని ముఖ్యమంత్రి ఆయనకు వాగ్దానం చేసినట్టు తెలుస్తున్నది.

తొగురుపేట ప్రాజెక్టును నాలుగవ ప్రణాళికలో చేర్చే విషయాన్ని కూడా శ్రీ బి. రత్నసభాపతి చర్చించారు. ఎటర్‌మెంట్ లెవీ మొత్తాన్ని అడ్వాన్సుగా రైతులు చెల్లించగలరని శ్రీ బి. రత్నసభాపతి వివరించిన విమ్మట, ఆ ప్రాజెక్టును నాలుగవ ప్రణాళికలో చేర్చే అవకాశాన్ని పరిశీలిస్తానని ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి అంగీకరించారు.

గ్రామాలలో హరిజన దినోత్సవం

ప్రభుత్వ ప్రకటనపట్ల శ్రీ సి. వి. కె. రావు విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 21—ప్రతి నెలలో ఆఖరు రోజుకు ముందు రోజున ఒక గ్రామంలో ప్రతి సమితి హరిజన దినోత్సవాన్ని జరపాలని, ఆ ఉత్సవ సభలో జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు, అనధికారులు పాల్గొని ప్రసంగాలు చేయాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఇటీవల చేసిన ప్రకటన వింతగొల్పుతున్నదని ఇండిపెండెంట్ ఎమ్. ఎల్. ఎ. శ్రీ సి. వి. కె. రావు నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

సభలో జరిపే ప్రసంగాలు చేయడం, ఊరేగింపులు జరపడంవల్ల గ్రామాలలోని దళిత జాతుల సమస్యలు సమసిపోవని ఆయన అన్నారు.

ప్రభుత్వం ఇటువంటి కన్నీటి తుడుపు చర్యలకు దిగడం మిక్కిలి శోచనీయమని ఆయన విమర్శించారు.

ఇటువంటి చర్యలను కట్టిపెట్టి, హరిజనుల స్థితిగతులు మెరుగువరచడానికి నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలను ప్రభుత్వం రూపొందించాలని ఆయన సూచించారు.

ఫిలిప్పీన్స్‌పై ప్రతీకార చర్య

మలేసియా ప్రధాని వివరణ

ఖట్మండూ, జులై 21— మలేసియాతో ఫిలిప్పైన్స్ దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకొనడం దృష్ట్యా తాము కూడా ప్రతీకార చర్య గైకొనవలసి వుంటుందని మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ నేడిక్కడ వెల్లడించారు.

ఆగ్నేయ ఆసియాలో వివిధ దేశాల మధ్య పరస్పర సహకారం అవసరమైన తరుణంలో ఇట్టి పరిణామాలు సంభవించడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

ప్రధాని టుంకు ఢిల్లీ నుంచి నేడిక్కడకు వచ్చారు. పత్రికలవారితో మాట్లాడుతూ ఫిలిప్పైన్స్ చర్య తమకు పూర్తి విస్మయం కలిగించిందని ప్రధాని టుంకు తెలిపారు.

రిజర్వు బ్యాంకి ఉద్యోగుల ప్రదర్శన

హైదరాబాద్‌లో [illegible]

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 21—మేనేజిమెంట్ "కక్ష" సాధింపు ధోరణికి నిరసనగా జరుపుతున్న ఆందోళనలో భాగంగా రిజర్వుబ్యాంకి ఉద్యోగులు మొన్న తమ పనులలోకి అర్ధ గంట ఆలస్యంగా వెళ్ళారు.

ఉదయం 10.15 నుంచి 10.45 గంటల వరకు భారీ వర్షం కురుస్తున్నా ఉద్యోగులు ప్రదర్శనలు జరిపారు.

ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ పి. కృష్ణారెడ్డి ప్రదర్శకులను నుద్దేశించి ప్రసంగించారు.

నాగభూమిలో పరిస్థితి

కేంద్ర మంత్రివర్గం ఉపసంఘం చర్చ

న్యూఢిల్లీ, జులై 20— కేంద్ర మంత్రివర్గానికి చెందిన అంతరంగిక వ్యవహారాల సంఘం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షతన సమావేశమై ఈశాన్య ప్రాంతంలో ముఖ్యంగా నాగభూమిలో పరిస్థితిని గురించి చర్చించింది.

(1 వ పేజీ తరువాయి)

సుమారు 15 వందల మందిని ఆగ్రామాల నుంచి తరలించారు.

తుంగభద్రకు వరద

కృష్ణానది ప్రధాన ఉప నది అయిన తుంగభద్ర మైసూరు ఉత్తర ప్రాంతంలోని షిమోగా జిల్లాలోని తీర్థ హళ్ళి తాలూకాలో ఒక అడుగుపుపైగా ప్రమాద స్థాయి దాటి ప్రవహిస్తున్నది.

తీర్థ హళ్ళి తాలూకాలో రోడ్డు రవాణా ఇందుమూలంగా దెబ్బ తిన్నది.

దక్షిణ కెనరా జిల్లాలలో మరి ముగ్గురు వరద ముంపుకు గురై నశించిపోవడంతో మృతుల సంఖ్య తొమ్మిదికి పెరిగింది.

కల్ల ముంకూర్‌వద్ద నిర్మాణంలోవున్న భవనం కూలిపోవడం మూలంగా ఒక కార్మికుడు అక్కడికక్కడే చనిపోయాడు మరి ఇద్దరు పిల్లలు కాపాడబడ్డారు, ఉప్పల ప్రాంతాలలో వరద నీటిలో మునిగిపోయాడు.

మంగుళూరులో నిన్న ఉదయం 8.30 గంటలలో అంతకుముందు 24 గంటలలోను సుమారు పన్నెండు దుక్కుల వర్షం కురిసింది.

మంగుళూరుకు అరుమైళ్ళ ఉత్తరంగా ఉన్న కొత్త ఓడరేవు ప్రాంతమంతా జలమయమైంది. మూడువందల అడుగుల పొడవునరోడ్డు కొట్టుకుపోయింది.

హార్బర్ ఎస్టేట్‌లోని ప్రధాన నీటి సరఫరా గొట్టాలు కూడా కొట్టుకుపోయాయి.

ఉప్పినంగడి నుంచి పెరిపోనుద్వారా అందిన సమాచారాన్నిబట్టి నేత్రావతి, కొమారధారా నదుల నీటిమట్టం పెరుగుతున్నట్టు తెలుస్తున్నది.

(1 వ పేజీ తరువాయి)

సుమారు 50 వందల మందిని ఆగ్రామాల నుంచి తరలించారు.

తుంగభద్రకు వరద

కృష్ణానది ప్రధాన ఉప నది అయిన తుంగభద్ర మైసూరు ఉత్తర ప్రాంతంలోని షిమోగా జిల్లాలోని తీర్థ హళ్ళి తాలూకాలో ఒక అడుగుపుపైగా ప్రమాద స్థాయి దాటి ప్రవహిస్తున్నది.

తీర్థ హళ్ళి తాలూకాలో రోడ్డు రవాణా ఇందుమూలంగా దెబ్బ తిన్నది.

దక్షిణ కెనరా జిల్లాలలో మరి ముగ్గురు వరద ముంపుకు గురై నశించిపోవడంతో మృతుల సంఖ్య తొమ్మిదికి పెరిగింది.

కల్ల ముంకూర్‌వద్ద నిర్మాణంలోవున్న భవనం కూలిపోవడం మూలంగా ఒక కార్మికుడు అక్కడికక్కడే చనిపోయాడు మరి ఇద్దరు పిల్లలు కాపాడబడ్డారు, ఉప్పల ప్రాంతాలలో వరద నీటిలో మునిగిపోయాడు.

మంగుళూరులో నిన్న ఉదయం 8.30 గంటలలో అంతకుముందు 24 గంటలలోను సుమారు పన్నెండు దుక్కుల వర్షం కురిసింది.

మంగుళూరుకు అరుమైళ్ళ ఉత్తరంగా ఉన్న కొత్త ఓడరేవు ప్రాంతమంతా జలమయమైంది. మూడువందల అడుగుల పొడవునరోడ్డు కొట్టుకుపోయింది.

హార్బర్ ఎస్టేట్‌లోని ప్రధాన నీటి సరఫరా గొట్టాలు కూడా కొట్టుకుపోయాయి.

ఉప్పినంగడి నుంచి పెరిపోనుద్వారా అందిన సమాచారాన్నిబట్టి నేత్రావతి, కొమారధారా నదుల నీటిమట్టం పెరుగుతున్నట్టు తెలుస్తున్నది.

విజయవాడ డివిజన్‌లో రైలుబండ్ల పునరుద్ధరణ

ఫైర్మెన్ సమ్మె విరమణతో ఎక్స్‌ప్రెస్ రైళ్ళ రాకపోకలు మెరుగుపడుతున్న స్థితి

హైదరాబాద్, జులై 20—

విజయవాడ డివిజన్‌లో ఫైర్మెన్ పనికి హాజరు కావడం "బాగా మెరుగు" పడిన కారణంగా, దక్షిణ మధ్య రైల్వేలో దూర ప్రయాణం రైళ్ళను పెక్కింటిని పునరుద్ధరించారు.

46 నెంబరు హైదరాబాద్ – పూరి ఎక్స్‌ప్రెస్ రేపటినుంచి, 45 నెంబరు పూరి - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ 22 వ తేదీనుంచి తిరిగి నడుస్తవి.

23 వ తేదీన వాల్తేరు నుంచి బయలుదేరవలసిన 99 నెంబరు ఎయిర్‌కండిషన్డు డీలక్సు ఎక్స్‌ప్రెస్ మద్రాసు వరకు తిరిగి నడుస్తుంది.

ఇంతవరకు విజయవాడవరకు మాత్రమే వచ్చి నిలిచిపోతున్న, 37 వ నెంబరు హౌరా–మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్ 21 వ తేదీనుంచి మద్రాసు వరకు పునరుద్ధరింపబడుతుంది. అదేవిధంగా ఇంతవరకు విజయవాడ నుంచి బయలుదేరుతున్న మద్రాసు–హౌరా జనతా ఎక్స్‌ప్రెస్ రేపటి నుంచి మద్రాసునుంచి బయలుదేరుతుంది.

18వ నెంబరు ఢిల్లీ–మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్ 21వ తేదీ నుంచి మద్రాసు వరకు నడుస్తుంది. ఇంత వరకు ఈ బండిని నాగపూర్ వద్దనే నిలిపివేస్తున్నారు. 17వ నెంబరు మద్రాసు–ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్‌ను 22వ తేదీ నుంచి మద్రాసు – నాగపూర్ సెక్షన్‌లో పునరుద్ధరిస్తారు.

పరిస్థితి మరింత మెరుగు కావడంతో ఎక్కువ రైళ్లు నడవ గలవని భావిస్తున్నారు.

దక్షిణ రైల్వేలో ఫైర్మెన్ అందరూ పనిలో చేరిక

మద్రాసు, జులై 20— ఈ నెల అయిదవ తేదీ నుంచి గైర్‌హాజరవుతున్న ఫైర్మెన్ దాదాపు అందరూ దక్షిణ రైల్వేలో పనిలో చేరినట్టు రైల్వే పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ నేటి రాత్రి తెలియజేశారు.

ఆందోళనను గురువారం రాత్రి విరమించిన సంగతి పాఠకులకు విదితమే.

ఫైర్మెన్ తమ పనులలో చేరిన తర్వాత ఇటీవల పమ్మె కాలంలో నిలుపుదలచిన బ్రాంచ్ సైన్యాన్ని తిరిగి నడపడం జరుగుతుందని రైల్వే ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

హరియానా నుంచి రాజ్యసభకు ఎన్నికలు

కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ భగవత్‌దయాళ్ శర్మ నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 20— రాజ్య సభకు హరియానా అసెంబ్లీనుంచి జరగనున్న ఎన్నికలో శ్రీ భగవత్‌దయాళ్‌శర్మను పార్టీ అభ్యర్థిగా నిర్ణయించారు.

మరొక స్థానానికి అభ్యర్థిని నిర్ణయించాల్సి వుంటుంది. అదేవిధంగా ఇంతవరకు విజయవాడ నుంచి బయలుదేరుతున్న మద్రాసు–హౌరా జనతా ఎక్స్‌ప్రెస్ రేపటి నుంచి మద్రాసునుంచి బయలుదేరుతుంది

"ఆంధ్రజ్యోతి"పై రాష్ట్ర ప్రభుత్వం అక్రమ చర్య - పాఠకుల నిరసన

"విజ్ఞతను ప్రదర్శించాలి"

ప్రజాస్వామ్య పద్ధతికి పత్రికలు జీవగర్ర ప్రతి పత్రిక ప్రజలను విజ్ఞానవంతులు చేసి, సంఘటిత పరిచి ప్రజల కొరకు పోరాడుతుంది. అచేదాని పరమావధి. అట్టి లక్ష్యంతోనే సుప్రసిద్ధ దేశభక్తులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు ఆంధ్రజ్యోతి "ఆంధ్రజ్యోతి" దినపత్రిక పనిచేస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "ఆంధ్రజ్యోతి" పత్రికపై కినుక వహించి "బ్లాక్ లిస్టు"లో చేర్చడం ప్రజాభిప్రాయాన్ని, పత్రికా విమర్శను పాటించవలసిన ప్రభుత్వానికి సరయిన పని కానేరదు.

విజ్ఞతను ప్రదర్శించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాటు వెంటనే తన ఉత్తర్వును ఉపసంహరించుకొని ప్రజాస్వామ్యం మన గడప చేయూత నివ్వవలసిని కోరుతున్నాను.

వానిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్,
అధ్యక్షుడు, పంచాయతీ సమితి.
నందిగామ, కృష్ణాజిల్లా.

"ప్రభుత్వం పుణ్యమా అంటూ..."

ప్రభుత్వం కొన్ని పత్రికలను పి.సి. వాటిని బ్లాక్‌లిస్టుగా తయారుచేసి వాటికి ప్రభుత్వం కాలూకు కాలొనాని, సంస్థలుకాని అప్పర్ పైజామెంట్లు ఇచ్చి సహకరించవలదని రహస్యంగా సర్క్యులరును జారీచేయడ మనేది ప్రభుత్వం నైతికంగా ఎలా దిగజారి పోతుందో అనేదానికి తార్కాణం.

ఇంతకీ, ఈ "బ్లాక్ లిస్టు"లో పత్రికలను ప్రభుత్వం పుణ్యమా అంటూ ప్రజానీకంలో గౌరవం పెరుగుతుందేకాని తరగదు. ఇవే విజ్ఞాన్ని ప్రకటించే పత్రికలుగ ప్రజానీకం గుర్తిస్తారు. ఇందువల్ల "ఆంధ్రజ్యోతి" కాని, మరే పత్రిక కాని హింసించవలసిన పనిలేదు.

ఉంద్రు వెంకటరెడ్డి,
సమితి సభ్యుడు, పొన్నమండ.

"అర్థం కావడంలేదు"

"ఆంధ్రజ్యోతి" దినపత్రికను బ్లాక్ లిస్టులో పెట్టడం చాలా శోచనీయమైన విషయం. ప్రభుత్వంవారు దీనిని బ్లాక్ లిస్టులో ఎందుకు పెట్టినట్లో అర్థంకావడం లేదు. ఈ పత్రికను బ్లాక్‌లిస్టులో పెట్టడం పత్రికా స్వాతంత్ర్యానికేకాక ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు.

ప్రభుత్వంవారు పునఃపరిశీలన జరిపించి ఈ పత్రికను బ్లాక్‌లిస్టునుంచి వెంటనే తొలగించినట్లయితే నిష్కర్షమైన విమర్శనలకు విరుద్ధమైన వ్యాఖ్యానాలకు ప్రజానీకం దూరమవుతుందని భావిస్తున్నాను.

సుంకర సుబ్బారావు,
సర్పంచ్ నందిగామ

"గతాన్ని మరవకండి"

"ఆంధ్రజ్యోతి" పత్రికను బ్లాక్ లిస్టులో మొదటి పత్రికగా ప్రకటించి ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వం ఆధ్వర్యంలో వున్న సంస్థలు ప్రకటనలు ఇవ్వరాదని ప్రకటించే ఆంధ్ర కాంగ్రెసు ప్రభుత్వ చర్య తల్లి పాలు త్రాగి రొమ్ము గ్రుద్దినట్టు విశ్వాస ఘాతుకం.

1955 ఎన్నికలలో ఆంధ్ర కాంగ్రెసుకు దానికి విద్రోహంగున్న సమయంలో ఆంధ్ర కాంగ్రెసు, ఆంధ్ర రాజకీయపార్టీలను అన్నిటిని కలుపుకొని ఎన్నికల ఒడంబడికలు చేసికొనికూడా కష్ట లేదేనేనప్పుడు ఈ పత్రికా సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వర రావుగారేకదా ఆరోజున అడ్డుకొని ఆ మహా విపత్తు నుంచి గట్టు ఎక్కించి కాంగ్రెసుకు పట్టాభిషేకం చేసిన మహా మనిషిని నేడు తట్టుంచ చేయమాడడం ఎంత దురుసు తనం! చేసినమేలును మరచి ఇంత విశ్వాస ఘాతుకంగా ప్రవర్తిస్తారా పరిపాలకులు!

ప్రజాస్వామ్య వాదిలయిన ఆంధ్రజ్యోతి సంపాదకులను విమర్శించడం ఎంత వరకు సమంజసం? కాంగ్రెసుకు చేసిన సేవకు శ్రీ నార్లవారికి బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వ బహుమతి ఇదా? ఇక నైనా ఆంధ్ర మంత్రి వర్గం ఆంధ్ర కాంగ్రెసు నాయకత్వం చేసిన తప్పును గ్రహించి శ్రీ నార్ల వారి "ఆంధ్రజ్యోతి"ని బ్లాకులిస్టునుంచి ఉప సంహరించుకోవడం మంచిది.

కాదవార భద్రమ్మ,
పంచాయతీ సభ్యురాలు,
కాపేశ్వరం, తూర్పుగోదావరి జిల్లా.

"పునరాలోచన ఆవశ్యకత"

జాతీయాభ్యుదయానికి, దేశ సమైక్యతకు సర్వ విధ పాటుపడ్డానికి కృషి చేస్తూ, నిర్మొగమాటంగా, నిష్కపటంగా వ్యవహరిస్తున్న "ఆంధ్రజ్యోతి"ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం బ్లాక్ లిస్టులో చేర్చడం ఒక్క ఆంధ్రులే కాక, యావత్ భారత దేశం విచారించవలసిన విషయం.

ఇట్టి దురదృష్టకర చర్యను కొందరు పదవీ వ్యామోహపరులు బలపరుస్తున్నా అంటే అవి వారిని ప్రతినిధిగా ఎన్నుకున్న ప్రజలు చేసిన పెద్ద పొరపాటు కాగలదు.

ప్రముఖ కాంగ్రెసువాదిగా, నిష్కపటిగా, నిర్మొగమాటిగా, స్వాతంత్ర్యోద్యమం నాటి నుంచి కూడా ప్రముఖ జర్నలిస్టుగా పేరు గాంచి, అనేక మతవిద్వేష శక్తులు, పార్టీలు, సంస్థలు, స్వార్థపరుల నీతి నిజాయితీలను బయటపెట్టి, ప్రజాసేవ చేసున్న శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారి సంపాదకత్వంలో వెలువడుతున్న "ఆంధ్రజ్యోతి"ని బ్లాక్ లిస్టులో చేర్చడం ఏ ప్రజాస్వామికవాది హర్షించలేని, సహించలేని విషయం.

ప్రజాస్వామ్యానికి పునాదులయిన పత్రికా స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామికవాదులమని చెప్పుకొనే మంత్రివర్గాలు హరించవూనడం క్షంతవ్యం కాదు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి, ఈ అక్రమమైన అధికార వాంఛను వదలి నిర్మాణాత్మకమైన పంథాలో నడుస్తూ, తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవడం అత్యుత్తమం.

ప్రభుత్వం తలపెట్టిన ఈ "బ్లాక్ మెయిల్" పద్ధతిని సరుకుగనక ఎప్పటివలెనే తమ నిర్మాణాత్మకమైన విమర్శలతో నిర్మొగమాటంగా వ్యవహరిస్తూ, ప్రగతి పంథాలో శ్రీ నార్లవారు "ఆంధ్రజ్యోతి" నడపగలరని ఆశిస్తున్నాము.

ఈ పోరాటంలో యావాదాంధ్రుల అండ శ్రీ నార్లవారికి కలుగగలదని ఆశిస్తున్నాము.

ఎం. వి. మోహనరావు,
సెక్రటరీ, కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్స్, షాప్ ఎంప్లాయీస్ యూనియన్,
ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా.

"నియంతృత్వ ధోరణి"

జాతీయ భావాలతో, దేశంలో జరుగుతున్న అరాచకం అన్యాయాలను ఎలుగెత్తి చాటుతున్న నార్లవారి పత్రిక "ఆంధ్రజ్యోతి"ని ప్రభుత్వం వారు "బ్లాక్ లిస్టు"లో చేర్చడం నియంతృత్వ ధోరణిలో చేసిన పని. ఈ పనిని జాతీయ భావాలు కలవారందరు తమ తీవ్ర వ్యతిరేకతను ప్రభుత్వానికి తెలియపరచి జాతీయ భావాలతో నడచే పత్రికల నుత్తేజపరుతుండా చేయవలసి నదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎం. వి రమణ,
కార్యదర్శి, భగత్‌సింగ్ సేవాసమితి,
గుంటూరు.

"శోచనీయం"

ప్రముఖజర్నలిస్టు, శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారి సంపాదకత్వాన వెలువడే "ఆంధ్రజ్యోతి" దినపత్రికను "బ్లాకులిస్టు"లో చేర్చడం శోచనీయం.

బట్టు వెంకటేశ్వరరావు,
ప్రధానకార్యదర్శి
గుంటూరుజిల్లా సంయుక్త సోషలిస్టుపార్టీ,
బట్టిప్రోలు.

"పెద్ద కుట్ర"

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "ఆంధ్రజ్యోతి", "ప్రజామాత", "జాగృతి", "జనసందేశ్", "విరాట్", "జ్యోతి" వంటి పత్రికలనుబ్లాక్‌లిస్టులోచేర్చడం బ్లాక్ మెయిల్ చేయడానికేనని అనడంలో ఏ మాత్రం సందేహంలేదు.

ఇది ప్రజా స్వామ్యానికి గొడ్డలిపెట్టు, పత్రికా స్వాతంత్ర్యానికి హాని. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అరికట్టడానికి చేసిన పెద్ద కుట్ర. రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులను దీని ద్వారా హరింపడమే అవుతుంది.

కొమరగిరి కృష్ణమోహనరావు,
విభాగ కార్యదర్శి, భారతీయ జనసంఘం,
నందిగామ.

'గర్హణీయమైన చర్య'

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు కూడా చేర్చుకోవడం చాలా శోచనీయమైన, గర్హింపదగిన విషయం. మొట్టమొదటినుంచి కూడా ఆదర్శవంతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పత్రికను నడపడంలో శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు దిట్ట. వారుచేసే విమర్శలు నిర్మాణాత్మకంగా, విపక్షపాతంగా వుంటాయి. ఈనాడు వెలువడుతున్న దినపత్రికలలో పోల్చితే ఆంధ్రజ్యోతి ఎంతో ఆదర్శవంతమైన పత్రిక.

1955 మధ్యంతర ఎన్నికల సమయంలో శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు పార్టీ శ్రేయస్సు దృష్ట్యా చేసిన సేవ మరపురానిది. అట్టి ఆదర్శభావాలుగల వ్యక్తి నిర్వహిస్తున్న పత్రికను "బ్లాకులిస్టు" లో చేర్చడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారి చర్యను గర్హిస్తున్నాను.

యార్లగడ్డ సీతారామయ్య,
గుంటూరు జిల్లా.
స్వతంత్ర పార్టీ సభ్యుడు, కాకుమాను.

నియంతృత్వాన్ని ప్రతిఘటించండి

"ఆంధ్రజ్యోతి" 17 వ తేదీ సంపాదకీయంలో పేర్కొన్నట్టు పత్రికల గురించిన ప్రత్యేకాధికారాల బిల్లు నిజానికి విపరీతాధికారాల బిల్లు మాత్రమే.

బిల్లులోని వివిధ క్లాజులను పరిశీలిస్తే అర్థమయ్యేది ఒక్కటే. పత్ర సామరస్యం పేరిట, శాంతి భద్రతల పేరిట, నైతిక ధర్మాల పేరిట పత్రికలపై పోలీసు అధికారుల జులుంకు అవకాశాలు కల్పించడమే.

అంతేకాదు, ఏ పత్రికవారు కాని తమ పట్ల తీసుకొన్న శిక్షణాచర్య విషయమై పరిశీలనకు ప్రభుత్వాన్ని కోరవచ్చునట, శబ్దాలు ఏవైనా, అర్థంమాత్రం స్పష్టం. "ఎవరైనా వచ్చి మాకు తోహాదుచేసి, లొంగిపోతే ఈ చర్యలు విరమించుకోగలం" అనేదే దీని అర్థం.

ఇది నిర్మొహమాటంగా చెప్పవలసినంటే పత్రికలను "బ్లాక్ మెయిల్" చెయ్యడమే. "బ్లాక్‌లిస్టు"కు సంబంధించిన చర్చకు ముఖ్యమంత్రి సమాధానంలోకూడా "ఈ బ్లాక్ మెయిలింగ్" ధ్వనిస్తూనే వున్నది. ఏ నిర్దిష్ట పత్రిక విషయమైనా సమీక్ష చెయ్యాలని ఏ ప్రతినిధి వర్గమైనా కోరితే ప్రభుత్వం అలా చేయవచ్చునని వారు చెప్పారు. దీని అర్థంకూడా పత్రికలను బేరానికి రమ్మనడమే నీనా పేరు రాదు.

శాసనసభలో ముఖ్యమంత్రి సమాధానం స్పష్టంగా "భిక్కారమ్మనుసైతునా" పక్కీలో వున్నది. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రతి ఒక్క వార్తాపత్రిక స్వజాతిని అంతనలేనే హక్కు ప్రభుత్వానికి వుందనడంలో అర్థం ఇదే కాదా? ఆయన అంత దిరంకుశంగా మాట్లాడుతుంటే గౌరవ నీయులైన శాసనసభ్యులు ప్రేక్షకుల తంగా వింటూ కూర్చోవడం ఎంత ఆశ్చర్యకరం?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పత్రికలపై ప్రహారంలించిన దాడికి ఏ ఒక్క మంత్రి కారణమనుకుంటే, అది సరికాదు. జనసంబంధ శాఖ మంత్రి, వ్యక్తిగత నిర్ణయం, తిమ్మారెడ్డి వ్యవహారంలో పచ్చిన ఏరిపారాలు, టీపీకంటె ముందు ముఖ్యమంత్రి మనోధోరణి - ఇవన్నీ కారణాలే కావచ్చు. కాని నిజానికి విమర్శను సహించలేని పాసిస్టు ప్రవృత్తి దీనంతటికీ మూల కారణం.

శాసనసభలో హూర్తి మెజారిటీ కలిగి వుండి కూడా ఇంత అసహనాన్ని ప్రభుత్వం ప్రదర్శించడంచూస్తే మనం ప్రజాస్వామ్యంలోనే వున్నామా అని అనిపిస్తుంది.

ఇప్పుడీ విధానాలకు మొగ్గారు చేయడం ఎలాగనేదే ప్రశ్న. రాష్ట్రంలో పార్టీగత, సిద్ధాంత విభేదాలను ప్రక్కనబెట్టి, ప్రజాతంత్రవాదులు బలంగా నిలిచి పోరాడడం ఒక్కటే ఇందుకు మార్గం.

పత్రికల అణచివేతే దట్లాన్ని కాని, అలాంటి ఇతర నిరంకుశ చర్యలను కాని నిర్మొహమాటంగా ఎదిరించడానికి పత్రికలు కూడా సమీకృతం కావాలి. అవసరమయితే ముఖ్యమంత్రి కార్యక్రమాలను "బాయ్‌కాట్" చేయడం వంటి చర్యలకు కూడా పత్రికా ప్రపంచం పూనుకోవలసి వుంటుంది. అలాంటి సంఘటిత ప్రతిఘటనకు పూనుకోవడంలో ప్రజాతంత్రవాదులు విఫలమయితే, మరి దేశం ఏమి కానున్నదో చెప్పలేము.

తుమ్మల చౌదరి,
కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్
సంయుక్త సోషలిస్టు పార్టీ.

"ఏహ్య భావం"

"ఆంధ్రజ్యోతి" నిజంగా ఆంధ్ర ప్రజానీకానికి అరని జ్యోతి. దాని పట్ల ప్రభుత్వం అనుచిత ధోరణి వలన ప్రజలలో "ఆంధ్రజ్యోతి" పట్ల ఆదరాభిమానాలు పెంపొందడమే కాక ప్రభుత్వం పట్ల ఏహ్య భావం పెరుగడం గమనించగలరని నా మనవి.

ఎన్. ప్రసాద్,
పట్టాభిపురం, గుంటూరు-4.

"ప్రజాస్వామ్య విరుద్ధం"

"ఆంధ్రజ్యోతి"ని "బ్లాక్ లిస్టు" లో చేర్చడం చాలా దురదృష్టం, దానివి సహృదయుడయిన ఏ ఆంధ్రుడు అంగీకరించడు.

అసత్యమైన ఆరోపణలను మోపి పత్రికలపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికే విరుద్ధం.

టి. హనుమంతరెడ్డి,
తిరుపతి.

"కావలసినది న్యాయం"

"ముఖ్యమంత్రిశ్రీబ్రహ్మానందరెడ్డిగారికి: మీప్రభుత్వంలో"ఆంధ్రజ్యోతి,వంటిజాతీయ పత్రికను "బ్లాక్‌లిస్టు" లో చేర్చవలసినపని లేదు! ఎందుకు జరిగిందో పొరపాటు సవరించండి. న్యాయమే కోరుతున్నాను."

కవిరాజ మోహన్,
సంపాదకుడు, "కవిరాజ పత్రిక"
ప్రెసిడెంటు, ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మెడికల్ ప్రాక్టీషనర్లు అసోసియేషన్
విజయవాడ-3.

"పాలకుల నిజస్వరూపం"

రాష్ట్ర ప్రభుత్వం జనరంజకమైన, ప్రజోపయోగ కార్యక్రమాల కంటె అక్రమ చర్యలను తీసుకొనడంలో సమర్థతగా వ్యవహరిస్తున్నదని చెప్పడానికి "ఆంధ్రజ్యోతి" తదితర పత్రికలపై తీసుకున్న చర్యలవలన నిరూపితం అవుతున్నది. ఇట్టి నియంతృత్వ చర్యల వలన వారి స్థాయి, నిజరూపాన్ని ప్రజలకు కనపరచడం మాత్రమేఅవుతుంది. మన రాష్ట్ర పరిపాలకుల నిజస్వరూపం తెలియనివారికి ఈ చర్యలవలన తెలియగలదు.

తంగిరాల కృష్ణానంద తిలక్.
కార్యదర్శి, పశ్చిమగోదావరిజిల్లా
ప్రజాపార్టీ, ఇరవరం.

"ఆంధ్రజ్యోతిపై దాడి"

ఈ శీర్షికగల మీ సంపాదకీయ వ్యాసం నాకు ఆశ్చర్యం కలుగజేసినది. "ఆంధ్రజ్యోతి"దినపత్రిక చందాదారులలో నేనొకడను. ప్రతిరోజు శ్రద్ధతో పత్రికను చదువుతుంటాను. గ్రామాంతరం వెళ్ళినపుడు అక్కడ "ఆంధ్రజ్యోతి"ని చూడడం తప్పనిసరిగా ఉండకపోతే, ఇంటికి వచ్చినతరువాత చూస్తుంటాను. "ఆంధ్రజ్యోతి" దినపత్రికలో ద్వేషపూరితాలయిన సంపాదకీయ వ్యాసాలుకాని, ఇతర అత్యంతరకర వ్యాసాలుకాని ఎన్నడు ప్రచురించలేదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొందరపడి చేసిన తమనిర్ణయాన్ని వెంటనేరద్దుచేయడం యుక్తం.

కోగంటి దుర్గాపుల్లికార్జునరావు,
పామర్రు, కృష్ణాజిల్లా.

పాఠకుని విజ్ఞప్తి

మీ సంపాదకీయంలో వ్రాసినట్టు మీ సవాల్‌ను ప్రభుత్వం అంగీకరించ లేకపోతే ఈ ప్రభుత్వం రాజీనామా చేయవలసి ఉంటుంది. ఏమంటే మీపై ఏ ఆరోపణను దృఢపుచేయలేదు కనుకమీదున్నదిఉన్నట్టు నిర్భయంగా ప్రకటిస్తారు. మీ మీద ఏవో ఆరోపణలను ఆపాదించడం మాకు చాలా బాధగా వున్నది.

సబ్బెళ్ల రామిరెడ్డి,
బుడుబూరు, రామచంద్రపురం తాలూకా.

"రైతాంగానికి దెబ్బ"

"ఆంధ్రజ్యోతి" పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న చర్య ఆంధ్ర రైతాంగం పురోభివృద్ధికి అడ్డుకట్టు వంటిది.

పరోక్షంగా ప్రభుత్వానికి తోడ్పడుతున్న ఈ శుభసమయంలో "ఆంధ్రజ్యోతి"పై ప్రభుత్వం తీసుకున్న చర్య, అందరికి ముఖ్యముగా ఆంధ్ర రైతాంగానికి తీరని నిరాశ, నిస్పృహ కలిగించినది. ఈ చర్య రైతాంగము అభివృద్ధికి గొడ్డలిపెట్టు. దానివల్ల బాధపడేది భారత ప్రజలు.

లోట సత్యనారాయణ,
కస్పా పెంటపాడు,
తాడేపల్లిగూడెం తాలూకా.

రష్యాలో జార్ చక్రవర్తుల కాలంనాటి పెనంగి విశ్రాంతి కేంద్రం పెట్రోవోరెట్స్‌లో భారత రాష్ట్రపతి జాకీర్‌హుస్సేన్

ఒకే మంత్రిత్వం క్రింద వాణిజ్య, పరిశ్రమల శాఖలు

పరిపాలనా సంస్కరణల కమిషన్ సూచన

వాణిజ్య, పరిశ్రమల శాఖలను ఒకే మంత్రిత్వశాఖ క్రింద తీరిగి ఏలం చేయాలని పరిపాలనా సంస్కరణల కమిషన్ సూచించింది.

ఆర్థిక పరిపాలనపై ఇచ్చిన తన నివేదికలో కమిషన్ పై సూచన చేసింది.

టారిఫ్ కమిషన్ స్థానంలో ధరలు, విలువ, టారిఫ్ కమిషన్ పేరులో కొత్త సంస్థను ఏర్పాటు చేయాలని కూడా కమిషన్ సూచించింది.

ఆ నివేదికను పరిపాలనా సంస్కరణల కమిషన్ అధ్యక్షులు శ్రీ కె. హనుమంతయ్య నేడిక్కడ విడుదల చేశారు. మొదట్లో వాణిజ్య పరిశ్రమలశాఖలు రెండూ ఒకే మంత్రిత్వ శాఖ క్రింద ఉండేవి. ఆర్థికరంగానికి సంబంధించిన ప్రణాళికలతో సంబంధం నాగా దానికి" ప్రధానమంత్రి సహించవలసిన ప్రధాన పాత్రనుగురించికూడా ఆ నివేదికలో చర్చించారు.

ప్రధాన మంత్రి, ప్రణాళికా సంఘం అధ్యక్షులుగా హోం అధికారాలను చెలాయించి, అవసరమైన సూచనలను చేయాలని ఆ నివేదికలో సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి, ఇతర మంత్రులు అభివృద్ధి కార్యక్రమంలో సహాయం చేయాలనికూడా సూచించబడింది.

అఖిల భారత కాంగ్రెసు మహాసభ

గోవాలో ఏర్పాటుచేయడంలో సాధ్యాసాధ్యాల పరిశీలన

న్యూఢిల్లీ, జులై 21— అఖిల భారత కాంగ్రెసు వచ్చే మహాసభను గోవాలో జరపడం సాధ్యమా, కాదా అన్న విషయమై ప్రదేశ్ కాంగ్రెసు అభిప్రాయాన్ని తెలుసుకొనడానికి నిన్న కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది.

గోవాలో కాంగ్రెసు మహాసభను ఏర్పాటు చేయడానికి నిశ్చయించిన పక్షంలో ఎ.ఐ.సి.సి. వచ్చే సమావేశాన్ని గోవాలో కాకుండా మరొకచోట జరపవలసి వుంటుంది.

జమ్మూ-కాశ్మీర్ సమేతంగా పెక్కు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలు తమ ప్రాంతాలలో ఎ.ఐ.సి.సి. సమావేశం జరపాలని కోరాయి.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తిరిగి వచ్చే నెల చివర చేరే ప్రాంతాలలో సమావేశమైనప్పుడు గోవా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అభిప్రాయాలను పరిశీలించిన తర్వాత కాంగ్రెసు మహాసభకు స్థలనిర్ణయం చేయగలదని భావిస్తున్నాడు.

"కోర్కెలను వాయిదా వేసుకోండి"

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఉత్తరప్రదేశ్ గవర్నర్ విజ్ఞప్తి

లక్నో, జులై 21— ఎన్నికైన ప్రభుత్వం ఏర్పడేవరకు తమ కోర్కెలను గవర్నర్ శ్రీ బి. గోపాలరెడ్డి రాష్ట్రంలోని ఉపాధ్యాయులను, కార్మికులను, ప్రభుత్వోద్యోగులను, ఇతరులను నిన్న కోరారు.

ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి చాలా క్లిష్టంలో ఉందని, కొత్త పన్నుల విధించేదిలో లాభం లేనని, ఎన్నికైన ప్రభుత్వంమాత్రమే తమ కోర్కెలను అంగీకరించడంమూలంగా అయ్యే అవసరపు ఖర్చును భరించడానికి తగిన వనరులను సేకరించగలదని కూడా చెప్పారు.

స్థానిక రోటరీక్లబ్బు ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ అయనపై విషయం చెప్పారు.

అయూబ్‌కు కోసిగిన్ ఆహ్వానం

న్యూఢిల్లీ, జులై 21— తనకు పీలు కలిగినప్పుడు మాస్కోను సందర్శించవలసిందిగా ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌ను సోవియెట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ ఆహ్వానించినట్టు నిన్న రాత్రి మాస్కో రేడియో తెలియజేసింది.

రావల్పిండిలోని అధికార వర్గాల ద్వారా ఈ విషయం వెల్లడైనట్టు ఆ రేడియో ప్రకటించింది.

పాకిస్తాన్ ప్రెసిడెంట్‌కు సోవియెట్ ప్రధాని పంపిన సందేశంద్వారా ఇట్టి ఆహ్వానాన్ని అందజేసినట్టు రేడియో పేర్కొన్నది.

శ్రీ ఎండూరి రామలింగేశ్వరరావు సన్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జులై 21 — శ్రీ దుర్గా మల్లేశ్వర శ్రీ ఎండూరి రామలింగేశ్వర హైస్కూలు కమిటీకి శ్రీ ఎండూరి రామలింగేశ్వరరావు అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంలో నిన్న ఇక్కడసన్మాన సభ జరిగింది.

సమావేశానికి విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు శ్రీ వచ్చిపులుసువెంకటసుబ్బారావు అధ్యక్షత వహిస్తూ హైస్కూలు ఆర్థిక చిక్కులకు లోనై నప్పుడు శ్రీరామలింగేశ్వరరావు 20 వేలు రూపాయలు విరాళం ఇచ్చి ఆపద సమయంలో ఆదుకొన్నారని అట్టి వారినే కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకొనడంవల్ల మన్నుందు ఎట్టి ఈతి బాధలు వుండబోవని అయన ఆశాభావాన్ని వెల్లడించారు.

పిఠాపుర సంస్థాన అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ ఎండూరి రామలింగేశ్వరరావుకు, కార్యదర్శి శ్రీ వచ్చిగోళ్ళ వెంకట్రావుకు పూలమాలలు సమర్పించారు.

పత్రికా స్వాతంత్ర్యం అరికట్టడానికే ప్రెస్ బిల్లు

జనసంఘం శాసన మండలి సభ్యుల విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జులై 21— మతవిద్వేషాలను రెచ్చగొడుతున్నాయని పి.టి.ఐ. రాష్ట్రంలో కొన్ని పత్రికలను బ్లాక్‌లిస్టులో చేర్చడం పత్రికా స్వాతంత్ర్యాన్ని అరికట్టడానికి రాష్ట్రప్రభుత్వం చేసిన దురాక్రమణే నేడి మన్యాంధ్ర పత్రికల జరిగిన పత్రికా స్వాతంత్ర్య సమావేశంలో అఖిల భారత జనసంఘం ఉపాధ్యక్షులు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ తెలియచేశారు.

రష్యా, ఇండియా పట్ల మిత్రత్వంచూపుతూనే, శత్రు దేశమైన పాకిస్థాన్‌కు లబ్ధాలు సరఫరా చేయడం నమ్మక ద్రోహమని ఆయన అన్నారు.

దేశ వ్యాప్తంగా రేపటి రోజున రష్యా వైఖరి పట్ల నిరసన తెలియ చేయడానికి అసమ్మతి సభలు జరుగనున్నవని ఆయన అన్నారు.

మన దేశం అయుధాల సరఫరాపై ఇతర దేశాలపై ఆధారపడరాదని. మనల్ని మనం రక్షించుకొనేందుకు అణుశక్తిని అభివృద్ధి పరచుకొని స్వయంసమృద్ధులు కావాలని అయన పెల్లడించారు.

రష్యా దేశం శాంతిని కోరటంలేదని అశాంతికి దారితీసే చర్యలను గైకొంటోందని అన్నారు.

సమావేశంలో స్వతంత్ర పార్టీ శాసన మండలి సభ్యులు శ్రీ వి. రామారావు, శ్రీ ఓబిలిశెట్టి రామారావు, శ్రీ సి. జంగారెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు.

శాసనమండలి సభ్యులు శ్రీ వి. రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో మత విద్వేషాలను రెచ్చగొడుతున్నవి హైదరాబాద్‌లోని ఉర్దూ పత్రికలుతప్ప మరేవి కావనిఅన్నారు. ఉర్దూ పత్రికలను ప్రభుత్వం బహిష్కరించాలని అన్నారు. మత విద్వేషాల పేరుతో కాంగ్రెసు ప్రభుత్వానికి వంతపాట పాడిని దినపత్రికలపై చర్య గైకొనడం తమ నియంత్రృత్వాన్ని వెల్లడి చేయడం జరిగిందని అన్నారు. వ్యతిరేకతను అణచడానికే ప్రెస్ బిల్లును ప్రదేశ్ పెడుతోందని అయన తెలియ చేశారు.

మద్య పాన నిషేధ శాసనాన్ని రద్దుచేసి ఆ స్థానే వచ్చే అదాయాన్ని రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలని అయన సూచించారు.

నిర్వాసితులు జనసంఘ కార్యక్రమాలు పట్ల అసక్తి చూపడం వల్లనే అధిక సంఖ్యాకంగా. శాసన మండలి ఎన్నికలల్లో జనసంఘ అభ్యర్థులు ఎన్నికకావడం జరిగిందని అన్నారు. కొన్ని నియోజకవర్గాలలో అధికార పార్టీ ఒత్తిడికు లోనై కొందరు అభ్యర్థులు ఓడిపోవడం జరిగిందని అయన విమర్శించారు.

జనసంఘ కౌన్సిల్ ప్రతినిధులు

ది బెజవాడ రిజైల్ క్లాత్ మర్చంట్సు అసోసియేషన్ అధ్వర్యాన అధ్యక్షులు శ్రీ వి. నరసింహం అధ్యక్షతన జనసంఘ శాసన మండలి సభ్యులు శ్రీయుతులు జూపూడి యజ్ఞనారాయణ, వి. రామారావు, ఓబిలిశెట్టి రామారావు ప్రభృతులను సన్మానించారు.

కార్యదర్శి శ్రీ హుబేజీ సాంబరావు వినతి పత్రాలు సమర్పించి, వారి సాధక బాధకాలను తెలియచేశారు.

శాసన మండలి సభ్యులు ఉచితరీతిని సమాధానమిచ్చారు.

సభానంతరం వారి గౌరవార్థం విందు జరిగినది.

మోతీహారి, జులై 21— చంపారన్ జిల్లాలోని గండక్ నదికి వరదవచ్చింది. ఇందుమూలంగా మధుబని బ్లాక్‌లో కొన్ని ప్రాంతాలు వరదముంపుకు గురైనాయి.

సహాయ కార్యక్రమాలు, రక్షణ కార్యక్రమాలు తీసుకొనడానికి ఇక్కడ నుంచి మధుబాన్‌కు మేజిస్ట్రేట్‌ను పంపించారు.

కొమర్రాజు లక్ష్మణరావు వర్ధంతి

హైదరాబాద్‌లో ఘనంగా ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 21— సుప్రసిద్ధ పరిశోధకులు, బహు భాషా కోవిదులు, సంఘ సంస్కర్త శ్రీకొమర్రాజు వెంకట లక్ష్మణ రావుగారి వర్ధంతి సభ శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో నిన్న సాయంకాలం శ్రీ అవిరాజు వీరభద్రరావు గారి అధ్యక్షతన జరిగింది. భాషానిలయం కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. నరసింహారావు సభికులకు స్వాగతం చెబుతూ, ఈ భాషానిలయం వ్యవస్థాపకులలో ఒకరైన శ్రీ లక్ష్మణరావు తెలుగు భాషకు, తెలుగు దేశానికి చేసిన సేవలతో పాటు చిరస్మరణీయమైన దన్నారు.

అధ్యక్షులు శ్రీ అవిరాజు వీరభద్రరావు మాట్లాడుతూ, వారి నేతృత్వంలో తమకు పనిచేసే భాగ్యం లభించినదని, వారి సంకల్పశక్తిని, పట్టుదల, కార్యదీక్ష క్లాసు సియులని అన్నారు. వివిధ గ్రంథములకు వారు వ్రాసిన పీఠికలను చదివితే వివిధ విషయములలో వారికి గల అపారమైన పరిజ్ఞానము, అనన్యసాహస్యమైన పరిశోధన ప్రతిభ వ్యక్తమౌతుందన్నారు.

రాష్ట్ర శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ, అంధ్రుల సర్వతోముఖ అభివృద్ధికి అవసరమైన విషయములలో అవి బాగా ఆలోచించి, వాటికి పునాదులు వేసినవారు శ్రీ లక్ష్మణ రావ

"మూడు పంటలను పండిస్తే భూసారం తగ్గిపోతుందా?"

శాస్త్రవేత్తల పరిశోధనలు అవసరమని అమలాపురం సమితి సమావేశంలో సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) అమలాపురం, జులై 21—

వరుసగా మూడు పంటలను పండిస్తే భూసారం తగ్గిపోయి పంట దిగుబడి సన్నగిలిపోయే ప్రమాదం కలదేమో శాస్త్రవేత్తలచేత పరిశోధనలు చేయించి వెల్లడించవలెనని మొన్న పేరూరులో జరిగిన అమలాపురం పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశంలో. జిల్లా అభివృద్ధి మండలికి కొందరు రైతులు సూచించారు

సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ వి.ఎస్. కృష్ణన్ అధ్యక్షత వహించారు. సమితిలో జరుగుతున్న, జరుగనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చర్చించారు. సమావేశానికి వివిధ పంచాయతీల సర్పంచ్‌లు, రైతులు హాజరయారు.

సమితి అధ్యక్షులు శ్రీ డి.ఎస్. నాయుడు స్వాగతం పలికారు. పేరూరు సర్పంచ్ శ్రీ జె. వి. బి. రామర్సు జమిందారు శ్రీ కృష్ణన్‌ను పుష్ప మాలాలంకృతుని చేశారు.

జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ కనా వెంకట్రావు, అగ్రికల్చరల్ డిప్యూటీ డైరెక్టరు శ్రీ జి. రామారావు, పశ్చిమల శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ టి. ఎస్. కృష్ణమూర్తి, డిస్ట్రిక్టు ఎగ్రికల్చరల్ ఆఫీసరు శ్రీ వి. జనార్దనరావు, కోఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ బి.హెచ్.ఆర్. శేషగిరిరావు, పరిషత్తు ఆసిస్టెంటు ఇంజనీరు శ్రీ కె.వి. సుబ్బారావు, ఫార్మింగ్ స్పెషల్ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ ఎం. వి. సుబ్బారావు, అడిషనల్ సోషల్ వెల్‌ఫేరు ఆఫీసరు శ్రీ బి. ఎస్. రామచంద్రరావు, పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు శ్రీ జి. నాగేశ్వరరావు ప్రభృతులు హాజరయారు.

రాజమండ్రిలోని పశ్చిమల శాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ ఎ. వెంకట్రావు, పంచాయతీ ఆఫీసరు శ్రీ బి. పెదకాపు, జిల్లా వైద్య శాఖాధికారి శ్రీ ఎన్. మధుసూదనరావు, అమలాపురం బి. డి. ఒ, మహమ్మద్ నూర్, ఎలక్ట్రికల్ డి. ఇ. శ్రీ పి. ఎస్. వర ప్రసాదరావు తదితర అధికారులు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

కోనసీమలో చిన్నతరహా పరిశ్రమలను స్థాపించడానికి గల అవకాశాలను చర్చించడానికి వచ్చే నెలలో సమావేశం జరుగుతుందని, ఈలోగా ఇక్కడ లభ్యమయే ముడి పదార్థాల దృష్ట్యా తగు పరిశ్రమలకు ప్రణాళికలను సిద్ధం చేసుకోతగునని కలెక్టరు సూచించారు.

వివిధ అధికారులు తమ శాఖలు అమలాపురం పంచాయతీలో సాధించిన ప్రగతిని వివరీకరించారు. పేరూరు పంచాయతీవారు, కోనసీమ డెవలప్‌మెంటు బోర్డువారు శ్రీ కృష్ణన్‌కు వినతిపత్రాలను సమర్పించారు.

సర్వశ్రీ నడింపల్లి రామభద్రరాజు, నాదేవు జగ్గరాజు, నూకల వెంకటరత్నం, జి. వి. సుబ్బారావు ప్రభృతులు ప్రసంగిస్తూ కోనసీమలో గల వివిధ పంటభూములభూసార పరీక్షలను జరిపి, ఏ భూమికి ఏ ఎరువులను వేయవలెనో ప్రభుత్వానికాలు సలహాలనిచ్చి సకాలంలో విత్తనాలను సరఫరాచేసి, చిన్న రైతులకు ఆలస్యం లేకుండా అప్పులను మంజూరు చేయవలెనని విజ్ఞప్తి చేశారు.

శ్రీ చిత్రపు వరదరాజులుంతులు తదితరులు సూరనాని ఏనాం, చల్లపల్లి మొదలయిన ప్రాంతాలకు నీటిసరఫరా లేనందున ఇంకా ఊడ్పులు సాగలేదని. నీటిసరఫరా వెంటనే చేయించి రైతులకు తోడ్పడవలెనని అభ్యర్థించారు.

కోనసీమలో రహదారి వంతెనలు, రోడ్లు బాగాలేవని, వంతెనలనుపునర్నిర్మించి, రోడ్లను వెడల్పు చేయించవలెనని. వ్యాపారాభివృద్ధి కొరకు లారీ రూట్లను కూడ వెంటనే మంజూరు చేయవలెనని కొందరు సభ్యులు కోరారు.

పెరిగిపోతున్న బియ్యం ధరల దృష్ట్యా వచ్చే గడ్డునెలలైన ఆగస్టు, సెప్టెంబరులో ప్రజలకు ఇబ్బంది లేకుండా సరయిన ధరకు బియ్యం సరఫరా అయ్యేట్టు ప్రభుత్వం తగు ఏర్పాటులు తీసికోవలెనని మరికొంతమంది సభ్యులు కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

తుని కౌన్సిల్ చైర్మన్‌కు సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తుని, జులై 21— స్థానిక పురపాలక సంఘానికి శ్రీ తుని రాజావారి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి శ్రీ రాజా వత్సవాయి వేంకట సుభద్రయ్య గజపతిరాజు బహద్దర్ రెండవసారి కూడా ఏకగ్రీవంగా చైర్మన్‌గా ఎన్నికయిన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఆయనను 17 వ తేదీన సన్మానించారు. సభకు శ్రీ పుంగుర్తి వేంకటరత్నం అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు కందర్ప బాలచంద్రశేఖర శాస్త్రి, యర్రమిల్లి శివశంకరమూర్తి, జమ్మి కృష్ణమూర్తి, వీరరాజు, వెంకటరత్నం ఏర్యాలతో శ్రీ రాజు బాబును ఆశీర్వదించారు. శ్రీయుతులు భనాసీభట్ల సుబ్బారావు, పుచేపు వేంకట్రావు శ్రీ రాజుబాబు గుణగణాలను ముచ్చటించారు. శాసనసభ్యులు శ్రీ రాజా కృష్ణంరాజు బహద్దరుకూడ మాట్లాడారు. శ్రీ సుబ్బారావు శ్రీ రాజుబాబుకు సన్మాన పత్రం సమర్పించారు.

నంద్యాలలో ప్రేలుడు

ఇరువురికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, జులై 21— ఇక్కడి ఒక ఇంటిలో 17 వ తేదీ మధ్యాహ్నం ప్రేలుడు సంభవించి ఇద్దరికి స్వల్పంగా గాయాలు తగిలాయి. గాయపడినవారికి ప్రభుత్వం ఆసుపత్రిలో చికిత్సచేశారు.

స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ నాగప్ప పోలీసులతో అక్కడకు వెళ్ళి ప్రేలుడు పదార్థాలను పరిశీలించి అది చేతిబాంబు కాదని, టపాకాయవంటి ఒక పెద్ద వస్తువు ప్రేలి వుంటుందని నిర్ధారణ చేశారు.

పట్టణంలో చేతిబాంబు ప్రేలినదని ప్రజలు భయాందోళనలు వెలిబుచ్చారు.

పురుషోత్తమపట్నంలో దేవస్థాన పాలకవర్గం ఎన్నిక

చిలకలూరిపేట, జులై 21— పురుషోత్తపట్నం శ్రీ గోపీనాథస్వామి ఆలయం 21 సంవత్సరాల నుంచి శిథిలావస్థలో వున్నది. దేవుని మాన్యం 250 ఎకరాలు వున్నది. దేవాదాయ శాఖవారు ఈ కింది వారిని ఈ దేవస్థానానికి ధర్మకర్తలుగా మొన్న ఎన్నుకున్నారు :

సర్వశ్రీ తోట భరతుడు, బైరా ప్రసాదరావు బైరా వెంకటరంగం. బైరా అనంతమ్మ. విడదల గోపయ్య, అచ్చుకోల కోటేశ్వరరావు.

శ్రీ తోట భరతుడును ట్రస్టుబోర్డు చెయిర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఊరెగించారు.

నిఘా సంఘంచే ధాన్యం పట్టివేత

రాష్ట్రంలో 60 మంది బ్లాక్ మార్కెటీర్ల అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 21— నిఘాసంఘం అధికారులు మొన్న నికిందరాబాదులోని రెండు సంస్థలపైన కర్నూలు, సిద్దిపేట, నిర్మల్ జడ్చర్ల, మహబూబ్‌నగర్ పట్టణాలలోని మిల్లులపైన దాడిచేసి, దొంగ విల్వలు జేసిన రెండు లక్షల రూపాయల విలువ జేసే పన్నాలుగు వందల క్వింటాల్స్ బియ్యం, 1200 క్వింటాల్స్ ధాన్యం పట్టుకున్నారు.

ఈ సందర్భంగా ఎనిమిదిమంది వ్యాపారస్తులను అరెస్టుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.

గతవారంలో రాష్ట్రవ్యాపితంగా మూడు లక్షల రూపాయల విలువజేసే దొంగబియ్యం ధాన్యం నిఘాసంఘం అధికారులు పట్టుకున్నట్టు, సుమారు 60 మంది దొంగనిల్వదారులను, బ్లాక్‌మార్కెట్‌దార్లను అరెస్టు చేసినట్టు అధికారిత్యా ప్రకటించారు.

మంచిర్యాలలో బీడీ ఆకు గిడ్డంగి పరశురామప్రీతి

ఆకివీడులోకూడా అయిదు ఇళ్లు, అడితీ, గడ్డివామి దగ్ధం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంచిర్యాల, జులై 21— పదవ తేదీ తెల్లవారుఝామున ఇక్కడ ఘోరమైన అగ్నిప్రమాదం సంభవించి సుమారు 120 వేల విలువగల బీడీ ఆకు దగ్ధమైపోయినది.

తగులబడిపోయిన ఈ 15 వందల బస్తాల ఆకు "100 బీడీ" కంపెనీవారికి చెందిన గిడ్డంగిలోనిదని తెలుస్తున్నది.

అగ్నిమాపక దళంవారు వెంటనే వచ్చి మంటలను అదుపులోకి తెచ్చి మరికొన్ని బస్తాల ఆకును కాపాడగలిగారు.

ఈ కంపెనీవారు శ్రీ వి. కె. అబ్దుల్ జబ్బార్, సన్స్ ఇటీవలే ఈ బీడీ ఆకును శ్రీ ఎ. రామచంద్రరెడ్డి అనే కంట్రాక్టరువద్ద ఖరీదుచేశారట.

ఆకివీడు

ఆకివీడు, జులై 21— ఇక్కడ నిన్న అగ్ని ప్రమాదం సంభవించి ఒక కొత్త పెంకుటిల్లు, ఒక పెద్ద గడ్డివామి, మూడు దూళ్ళ శాలలు, ఒక పుల్లల అడితి, రెండు పూరిళ్లు దగ్ధమయాయి.

సుమారు ఎనిమిదివేల రూపాయలమేరకు ఆస్తికి నష్టం వాటిల్లినట్టు తెలుస్తున్నది.

పూరిటిలో చిక్కుకొనిన 60 సంవత్సరాల ముసలమ్మను. అయిదేళ్ళ బాలికను శ్రీ శిరిగిరి వెంకటేశ్వరరావు అగ్ని ప్రమాదంనుంచి రక్షించాడు.

భీమవరం అగ్నిమాపక దళంవారు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. స్థానిక మునసబు శ్రీ బి. జలదుర్గారావు దర్యాప్తు చేస్తున్నారు.

ఆ పేట యువకులు, స్థానిక పోలీసువారు మంటలను అర్పడంలో సహకరించారు.

దేశంలో యాత్రా కేంద్రాలుగా ప్రసిద్ధి కెక్కిన ప్రదేశాలలో హోటల్స్‌ను నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం ఆ ఋణ సహాయం చేసే పథకాన్ని అనుసరించి మద్రాసు రాష్ట్రంలో నాల్గు పట్టణాలను ఎన్నుకున్నట్టు తెలుస్తున్నది.

విజయవాడలో ఇటీవల జరిగిన నాటక, నాటిక పోటీల సందర్భంలో ప్రదర్శించిన "పెండింగ్‌ఫైల్" నాటికలో పాల్గొన్న విజయవాడ సౌత్‌సెంట్రల్ రైల్వేటికెట్ చెక్కింగ్ స్టాఫ్ అసోసియేషన్ సభ్యులు

మాచెర్ల సమితికి చెందిన 30 గ్రామాలలో దుర్భిక్ష స్థితి

తక్షణ సహాయానికై ప్రభుత్వానికి అభ్యర్థన

మాచర్ల, జులై 21—

గుంటూరు జిల్లా మాచర్ల పంచాయతీ సమితికి చెందిన 30 గ్రామాలలో తీవ్రమైన దుర్భిక్ష స్థితి ఏర్పడినట్టు తెలుస్తున్నది.

మాచర్ల సమితి ప్రాంతంలో ఇంతవరకు వర్షపు జల్లయినా ఎడలేదు. పచ్చని పంట పొలాలతో కలకలలాడవలసిన భూమి బీటలు బారి శ్మశాన వాటికవలె వున్నది.

సమితి అధ్యక్షులు శ్రీ జాలంకంటి నాగిరెడ్డి సమితిలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి పరిస్థితులను స్వయంగా తెలిసికొని వచ్చారు.

ఈ ప్రాంతానికి దండిని కలుగచేసే పునాస పంటలు జొన్న, సజ్జ, కంది మొదలయినవి గత మూడు సంవత్సరాలనుంచి కనుమరుగయిపోయాయి.

గత సంవత్సరం మిర్చి పంట పూర్తిగా పాయి అర్థికంగా కృంగిపోయిన రైతులు నేడు ఏర్పడిన అకాల పరిస్థితులకు భరించరాని ఆందోళన చెందుతున్నారు.

ప్రజల ఇక్కట్లు ఇలా వుండగా, పశువులకు గ్రాసం కొరకు వారు పడుతున్న ఇబ్బంది వర్ణనాతీతం. అడవులు ఎండిపోయాయి. గత సంవత్సరం వున్న కొద్ది గ్రాసం మేనెల చివరినాటికి అయిపోయినది. జూన్, జులై నెలలో వచ్చే వర్షాలకు పొలాలు పచ్చపడుతాయనే ఆశతో వున్న రైతుల ఆశ నిరాశ అయినది.

కూలీలకు పనులులేక జీవనోపాధి గడవడమే దుర్లభంగా వున్నది.

నాగార్జునసాగర్ కుడి కాల్వ కింద మాచెర్ల సమితిలోని 40 గ్రామాలకు పదిక్షణాలమే నీరు లభిస్తుంది. మిగిలిన 30 గ్రామాలు పూర్తిగా వర్షాధారాలే.

రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పరిషత్తు ఈ ప్రాంతంలో తక్షణమే దుర్భిక్ష నివారణ చర్యలను అమలుజరపవలెనని సమితి అధ్యక్షులు శ్రీ నాగిరెడ్డి అభ్యర్థించారు.

పల్లపు తాలూకాలలో వరిగడ్డిని పోగుచేసి పశుగ్రాసాన్ని సరఫరా చేయించవలెనని, తిండి గింజలను సరఫరా చేయించవలెనని ఆయన కోరారు.

మంచినీటిబావులనుత్రవ్వడం, చెరువులు, రోడ్లను మరమ్మతుచేయడం మొదలయిన పనుల ద్వారా కూలీలకు జీవనోపాధినికలుగచేయడానికి దుర్భిక్ష నివారణపథకం కింద గ్రాంట్లను మంజూరుచేయవలెనని, 1378 వ ఫసలీకి భూమిశిస్తును రద్దుచేయవలెనని శ్రీ జాలకంటి నాగిరెడ్డి విజ్ఞప్తిచేశారు.

యలమంచిలి తాలూకాలో దుర్భిక్షం

శిస్తులు, ఋణాలు వసూళ్ళ వాయిదాకై అభ్యర్థన

పాయకరావుపేట, జులై 21— విశాఖ జిల్లా యలమంచిలి తాలూకాలో ఏర్పడిన దుర్భిక్ష పరిస్థితుల దృష్ట్యా వచ్చే నవంబరు, డిసెంబరు వరకు శిస్తులు, తక్కావీ ఋణాలు వసూళ్ళను వాయిదావేయించవలెనని ఈ విషయమై జిల్లా అధికారులకు వెంటనే ఆదేశాలు పంపవలెనని శాసన సభ్యులు శ్రీ గంట్లాన సూర్యనారాయణ మొన్న రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి శ్రీ వి. బి. రాజుకు విజ్ఞప్తి చేశారు.

తాలూకాలో గత మూడు, నాలుగేళ్ళుగా పంటలు పోయి, తిండి గింజలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సంవత్సరం కూడా ఇంతవరకు వర్షాలు లేక అనేక కష్టనష్టాలకు గురవుతున్నారని శ్రీ సూర్యనారాయణ తమ విజ్ఞాపన పత్రంలో పేర్కొంటూ, అదే సమయంలో అధికారులు శిస్తుల వసూళ్ళను మొదలుపెట్టారని వివరించారు.

ఈ తరుణంలో రైతుల ఆర్థిక ఇబ్బందులను ఆయన ప్రస్తావించారు.

శ్రీ చేబ్రోలు హనుమయ్య రాజకీయ సేవలు

తెనాలి సన్మానసభలో ప్రశంసలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, జులై 21— గుంటూరు పురపాలకసంఘానికి తిరిగి అధ్యక్షులుగా ఎన్నికయిన సందర్భంగా, శాసనసభ్యులు శ్రీ చేబ్రోలు హనుమయ్యను మొన్న ఇక్కడి శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం మీటింగ్ హాలులో ఆతిథేయ సంఘంవారు సన్మానించారు.

సభకు జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీమేదూరి నాగేశ్వరరావు అధ్యక్షతవహించారు.

జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులు శ్రీ రావిపాటి ఆంజనేయులు స్వాగతంపలికి అతిథేయ సంఘం తరఫున సన్మానపత్రాన్ని శ్రీ హనుమయ్యకు సమర్పించారు.

ఈమని పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ ఎం. నరసింహారావు, తెనాలి సమితి అధ్యక్షులు శ్రీ మన్నే సత్యనారాయణ, లోకల్ బైర్రిరి అథారిటి చైర్మన్ శ్రీ కె. ఉమామహేశ్వరరావు, శ్రీ అడపా రాధాకృష్ణమూర్తి ప్రభృతులు పూలమాలలను సమర్పించారు. అమర్తలూరు పంచాయతి సమితి ప్రెసిడెంటు శ్రీ జొన్నకూటి అదినారాయణ నూతన వస్త్రాలను సమర్పించారు. "త్రిపురనేని, అప్పుల గోపాలకృష్ణమూర్తి భావ వికాస కేంద్రం" తరఫున శ్రీ మేకా సూర్యనారాయణ అభినందన కునుమాంజలిని సమర్పించారు.

సభాధ్యక్షులు శ్రీ నాగేశ్వరరావు శ్రీ హనుమయ్య కార్యదక్షతను, సేవానిరతిని గుర్తించి గుంటూరు పట్టణ పౌరులు ఆయనను నాలుగువసారి విశ్వాసంతో చైర్మన్‌గా ఎన్నుకొన్నారని, ఇది సామాన్యమైన సంగతి కాదని అన్నారు. మాజీ శాసన సభ్యులు శ్రీ కంఠం రామస్వామి చౌదరి శ్రీ హనుమయ్యను ఆశీర్వదించారు.

స్థానిక పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గొల్లపూడి చంద్రమౌళీశ్వరరావు, శ్రీయుతులు మిక్కిలినేని భగవంతరావు, కల్లూరి శ్రీకృష్ణమూర్తి, గోళ్ళమూడి శివాజీ, గౌరవపెంచి మేజిస్ట్రేటు త్రిపురమల్లు నరసింహం, జి. వెంకటప్పయ్య శాస్త్రి, జె. ఎస్. ఆర్. కృష్ణయ్య, గద్దె వీరరాఘవయ్య ప్రభృతులు శ్రీ హనుమయ్య వివిధ రంగాలలోని సేవలను వ్రశంసిస్తూ ప్రసంగించారు.

శ్రీ హనుమయ్య తమకు జరిపిన సన్మానానికి ఉచిత రీతిన కృతజ్ఞతలను తెలిపారు.

లయన్స్ క్లబ్బు సమావేశం

తెనాలి, జులై 21 — స్థానిక లయన్స్ క్లబ్బుకు నూతనంగా ఎన్నికైన డాక్టరు చదలవాడ కృష్ణయ్య చౌదరి (అధ్యక్షులు). శ్రీయుతులు వి. సుబ్బారావు, ఆర్. రామిరెడ్డి పి. వి. సుబ్బారావు (ఉపాధ్యక్షులు). వై. వి. బి. గోపాలరావు (కార్యదర్శి). వి. రాజేంద్రప్రసాద్ (సంయుక్త కార్యదర్శి), ఎ. సాంబయ్య (లయన్ టేమర్) ఎల్. పి. ఆర్. విఠల్ (టెయిల్ ట్విస్టర్), డి. రామమోహనరావు (కోశాధికారి). బి. పుల్లయ్య, వి. బలరామకృష్ణ, కె. రోశయ్య, డాక్టరు ఎస్. లక్ష్మీపతి (డైరెక్టర్లు) చేత డిప్యూటీ డిస్ట్రిక్ట్ లయన్స్ గవర్నరు డాక్టరు డి. సుబ్బారావు మొన్న పదవీ స్వీకారం చేయించారు.

శ్రీయుతులు ఎం. ప్రహ్లాద సుదర్శనం, మల్లాది సూర్యశేఖరం, రోటరీ క్లబ్బు ప్రెసిడెంటు డాక్టరు బి. పుల్లయ్య, మహిళా మండలి అధ్యక్షులు డాక్టరు చలసాని రూన్సీవాణి నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ ప్రసంగించారు.

ఇదేసమయంలో శాసన మండలికి ఎన్నికయిన క్లబ్బు సభ్యులు శ్రీ కె. రోశయ్యను అభినందిస్తూ శ్రీయుతులు జె. ఎస్. ఆర్. కృష్ణయ్య, ఆర్. రామిరెడ్డి, పి. వి. సుబ్బారావు ప్రసంగించారు.

శ్రీ రాజేంద్రప్రసాద్ వందన సమర్పణం చేశారు.

విజయపురి వద్ద హైదరాబాద్ రోడ్డుపై గుర్తు తెలియని శవం

పోలీసులచే దర్యాప్తు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయపురి, జులై 21— హిల్‌కాలనీ డామ్ చీఫ్ ఇంజనీరు ఆఫీసు దగ్గర హైదరాబాద్ రోడ్డుకు వున్న ట్రాఫిక్ పాయింటుపై ఒక గుర్తు తెలియని శవాన్ని పరుండబెట్టి వుంచగా, విజయపురి పోలీసువారు 13 వ తేదీ ఉదయం కనుగొన్నారు.

అతని మరణం అనుమాస్పదంగా వున్నదని, నోటినుంచి, ముక్కునుంచి రక్తం వచ్చినట్టు కనిపించినదని, మనిషి, శరీరంమీద దెబ్బలు కనిపించలేదని పోలీసువారు చెపుతున్నారు.

మృతుని ఎత్తు అయిదు అడుగుల నాలుగు అంగుళాలు. బలం కలిగి, పొట్టగలిగి వున్నాడు. ముఖం గుండ్రంగాను, లావుగాను వున్నది. కుడి ముక్కుకు బంగారపు కాడ వున్నది. గడ్డం, తలవెంట్రుకలు నెరసి వున్నాయి. పిపువద్ద ఎడమప్రక్క రెండు నల్లని పుట్టుమచ్చలు వున్నాయి.

మిల్లు కట్టుపంచె, మిల్లు పొట్టిచేతుల చొక్కా, నూరోనెంబరు పైపంచె వున్నాయి. వస్త్రాలమీద ఎర్రపీరతో "వై. వి. బి." అనే ఇంగ్లీషు అక్షరాలు దోబీ గుర్తుగా నల్లజీడి రంగుతో "కె" అనే ఇంగ్లీషు అక్షరం వున్నది.

అతని దగ్గర పొగాకు పెట్టుకోవడానికి తోలుసంచి, లేదరు చేతిసంచి చాక్‌లెట్ కలరు పట్టెడుతో వున్న తోలు చెప్పులు వున్నాయి.

పొగాకు పెట్టుకొనే సంచిమీద ఇంగ్లీషు అక్షరాలతో గుడివాడకు చెందిన ఒక చెప్పులకొట్టు వారికోసం ఆ సంచినీ ప్రత్యేకించి తయారుచేసినట్టు వున్నది.

సాలూరు సమితిలో దుర్భిక్ష ప్రాంతాలు

ప్రభుత్వంచే నిధుల మంజూరు

సాలూరు, జులై 21— సాలూరు సమితికి చెందిన పంటలు పోయిన గ్రామాలలో వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాల అమలు, ఎరువులు, విత్తనాల కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం లక్షన్నర రూపాయల గ్రాంటును మంజూరు చేసినది.

ఇదికాక, రవాణా సౌకర్యాలకై మరిరు 2, 08, 150 లను కూడా కేటాయించారు.

నూతులను త్రవ్వడానికి రు 65, 600 లను, చెరువుల మరమ్మతులకు రు 1,42,650 లను మొత్తం రు 3, 66, 400 లను ఈ సమితికి మంజూరు చేశారు.

ఈ సమావేశానికి ఎనమండుగురు పోర్టు ఫౌండేషన్ సభ్యులు, కేంద్ర ప్రభుత్వం ఆహార, వ్యవసాయ శాఖ ఉపకార్యదర్శి శ్రీ పి. శ్రీరాములు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ భానిం కూడా హాజరైనారు.

నిరుడు జిల్లాలోని వ్యవసాయ దారులకు రెండుకోట్ల మేరకు పరపతి సౌకర్యాలను కల్పించే లక్ష్యం నెరవేరినదని, ప్రస్తుత సంవత్సరంలో 3.3 కోట్ల మేరకు అప్పులు మంజూరు చేయడానికి సంకల్పించామని కలెక్టరు తెలియజేశారు.

సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకు బకాయిలను వసూలుచేయడానికి గట్టి కృషి

ఆకాశవాణి

మంగళవారం జులై 23

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం. సుప్రభాతం 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పాలపనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.45 సంగీత శిక్షణ, 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికులకార్యక్రమం, 1.00 వనితావాణి. 1.30 ఆంగ్లములో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, విరామసంగీతం, 6.30 గ్రామస్థు రేడియో గోష్ఠి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పద్యపఠనం, 7.30 చిత్రసీమ, 7.45 రేడియో వార్తావాహిని. 8.00 మీరు కోరిన పాటలు, 8.30 ఎస్.గ వింధాచార్యులు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 9.30 విజయవాడ వలె, 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.40 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

283 మీ (1060 కిలోసై)

మ॥ 2.00 చాటిఖాన్: తల్లా 2.30 స్త్రీల కార్యక్రమం, సా॥ 7.50 అంబేదానీ ఆప్తే 8.00 మరాటీ శ్రోతలకు, 9.00 చిత్రపఠనే. 10.00 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని, 6.30 నేటి కార్యక్రమ వివరణ, 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సంగీతామృతం, 9.15 వి. రాఘవన్: వీణ, 9.45 గాత్రం, 10.30 మధుర గీతం. 10.55ఆంగ్లంలోవార్తలు.మ॥ 1.30 వాద్యగోష్ఠి, 1.45 చిత్రగానం, సా॥ 5.30 కార్మికుల కార్యక్రమం, 6.00 విరామ సంగీతం. 6.15 కార్యక్రమ వివరణ. వాణిజ్య వార్తలు, 6.30 వాద్యసంగీతం, వేణువు, 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు, 8.10 విరామసంగీతం, 8.15 జనతా నగర్ - సంఘం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.30 గీతమాలిక. 11.00 జనగణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం.మంగళధ్వని, 6.40 ఆంగ్లంలోవార్తలు, 6.45 భక్తిరంజని. 7.00 తెలుగులోవార్తలు, 7.15 విజయవాడ వలె, 7.45 సంకీర్తనం, 7.55 సూక్తిముక్తావళి.8.00 ఆంగ్లంలో వార్తలు, 8.30 వాద్యగోష్ఠి. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 వనితావాణి, 1.30 ఆంగ్లంలోవార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులోవార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, విరామసంగీతం, 6.30 గ్రామస్థు రేడియో గోష్ఠి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పద్యపఠనం, 7.30 చిత్రసీమ, 7.45 రేడియో వార్తావాహిని. 8.00 మీరు కోరిన పాటలు,8.30 ఎస్.గ వింధాచార్యులు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 9.30 విజయవాడ వలె, 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.40 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

283 మీ (1060 కిలోసై)

మ॥ 2.00 చాటిఖాన్: తల్లా 2.30 స్త్రీల కార్యక్రమం, సా॥ 7.50 అంబేదానీ ఆప్తే 8.00 మరాటీ శ్రోతలకు, 9.00 చిత్రపఠనే. 10.00 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని, 6.30 నేటి కార్యక్రమ వివరణ, 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సంగీతామృతం, 9.15 వి. రాఘవన్: వీణ, 9.45 గాత్రం, 10.30 మధుర గీతం. 10.55ఆంగ్లంలోవార్తలు.మ॥ 1.30 వాద్యగోష్ఠి, 1.45 చిత్రగానం, సా॥ 5.30 కార్మికుల కార్యక్రమం, 6.00 విరామ సంగీతం. 6.15 కార్యక్రమ వివరణ. వాణిజ్య వార్తలు, 6.30 వాద్యసంగీతం, వేణువు, 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు, 8.10 విరామసంగీతం, 8.15 జనతా నగర్ - సంఘం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.30 గీతమాలిక. 11.00 జనగణ మన, ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ 6.57 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత మంజరి, 7.30 మద్రాస్ ఎ వలె, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 మద్రాస్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత మంజరి, 7.30 చిత్రగానం. 8.30 రేడియో న్యూస్‌రీల్. 8.40 వాద్యసంగీతం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15ఢిల్లీనుంచి రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు 10.35 వాతావరణ సూచన, జనగణ మన ప్రసార సమాప్తి.

మీరు పొందగలరు

330 రూపాయల విలువగల అల్ పర్పస్ పోర్టబుల్ 3 ఛాంబరుల ట్రాన్సిస్టరును సహకార పద్ధతిపై 20 రూపాయలకే పొందగలరు. Apply :

CEYLON TRADERS (AJV-22)
Post Box 1257, DELHI-6.

1968 సంవత్సరంలో మీ అదృష్టం

ఒక పోస్టుకార్డుపై వీరయిన ఒక పువ్వుపేరో మీ చిరునామాను వ్రాసి పంపండి. రాబోయే 12 మాసాలలో మీ అదృష్టం ఎలా గుండునో, వ్యాపారంలో లాభనష్టాలు,ఉద్యోగంలో ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫరు, జననం, వివాహం, సుఖసంతోషాలు మొదలయిన వివరాలలో ఏవైనా గ్రహదోషాలుంటే వాటిని పరిహారం చేసుకొనే మార్గాలను తెలియజేస్తూ, మీకు రు. 1-25 పైసలకే (పోస్టేజి అదనం)లో పంపగలము. ఒకసారి ప్రయత్నించి చూడండి. మీకు తప్పక సంతృప్తి కలుగుతుంది.

PT. DEV DUTT SHASTRI
Raj Jyotshi (A. I. W. P.) No. 86
JALANDHAR CITY

పాకిస్తాన్‌కు రష్యా ఆయుధాల సరఫరా

తాష్కెంట్ దృక్పథానికి వ్యతిరేకమని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై

న్యూఢిల్లీ, జూలై 21— పాకిస్తాన్‌కు రష్యా ఆయుధాలు సరఫరా చేయడం "తాష్కెంట్ దృక్పథాని"కి విరుద్ధమని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి ఎన్. అన్నాదురై మొన్న ఇక్కడ చెప్పారు

"వివాదపడుతున్న పార్టీలకు ఆయుధాలు సరఫరా చేయడంగాక, సోవియెట్ యూనియన్ తాష్కెంట్ దృక్పథాన్ని అనుసరించి పని చేస్తుందని మనం ఆశించాం" అని కూడా ఆయన చెప్పారు.

సోవియెట్ ఆయుధ ఒప్పందం గురించి శ్రీ అన్నాదురై మొన్న ప్రధాన మంత్రిని కలుసుకొని చర్చించారు. అయినప్పటికీ, తమ పార్టీ ఎక్కువ విలువ నిచ్చే, ఇండో-సోవియెట్ స్నేహ సంబంధాలను విచ్ఛిన్నం చేసే ఏ చర్య తీసుకోవడం గాని, మాట్లాడడం గాని చేయకూడదన్నారు.

సోవియెట్ రష్యాను ఖండించడం గాని, విమర్శించడం గాని చేయకుండా, మన ఆందోళనను మాత్రం తెలియజేయాలన్నారు.

ప్రధానితో భాషా సమస్యను గురించి చర్చించారా? అన్న ప్రశ్నకు, తాను ఇంగ్లీషులో మాట్లాడానని, ప్రధాని కూడా ఇంగ్లీషులో సమాధానం చెప్పారని, భాష విషయం తాము చర్చించలేదని ఆయన చెప్పారు.

ఎస్.ఎస్.పి. అధ్యక్షులు శ్రీ ఎస్.ఎం. జోషి సూచన

న్యూఢిల్లీ, జూలై 21— తన భౌగోళిక సమగ్రతను, హోదాను రక్షించుకొనడానికి భారత దేశం తాను అంతర్గతంగా బలవత్తరం కావడానికి ఇప్పుడు కేంద్రీకరించాలని సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎమ్. జోషి చెప్పాడు. అంతేగాని కోపంతో ఇండో-సోవియట్ సంబంధాలలో వైషమ్యం కలిగించే చర్యకు పూనుకోకూడదన్నారు.

పాకిస్తాన్‌కు రష్యా ఆయుధ సహాయం చేయడం భారతదేశాన్ని బలహీన పరచే చర్య అని ఆయన వర్ణించారు. కాశ్మీర్ సమస్యపై రష్యా హృదయపూర్వక మద్దతుపై భారతదేశాన్ని ఇంక ఏమాత్రం ఆధారపడకూడదని ఆయన చెప్పాడు. గంగానది జలాల వివాదం విషయంలో రష్యా విధానం పాకిస్తాన్‌కు తోడ్పడేదిగా ఉందన్నాడు.

అయినా, సోవియెట్ ప్రతిపాదనను ఖండించడంలో తమ పార్టీలోని మిగిలిన వాయకులతో కలవడానికి ఆయన సిద్ధంగా లేడు. ఆ విధంగా ఖండించడం "తప్పు" అవుతుందన్నారు.

"పెద్ద రాజ్యాలతో భుజం రాసుకొనడం మూలంగా మనకు బలం చేకూరదని" రష్యాతో మనకున్న అనుభవంనుంచి భారత దేశం నేర్చుకోవాలని ఆయన చెప్పారు. మన స్నేహానికి ఎక్కువ విలువ ఇచ్చే చిన్న దేశాలతో సంబంధాలు పెట్టుకోవాలన్నారు.

అయన తూర్పు బరోప్పా దేశాలలో పర్యటించి ఇప్పుడే స్వదేశం తిరిగివచ్చారు.

ఉత్తరప్రదేశ్ మితవాద కమ్యూనిస్టు పార్టీ విమర్శ

లక్నో, జులై 21 — పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం చేయడానికి సోవియెట్ ప్రభుత్వం నిర్ణయించడంతో ఏర్పడిన పరిస్థితిపట్ల తమ తీవ్ర ఆందోళనను వెలిబుచ్చుతూ ఉత్తర ప్రదేశ్ మితవాద కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం నిన్న తీర్మానించింది. దేశభద్రత విషయంలోను, సమగ్రతను కాపాడడంలోను మిగిలిన రాజకీయ పార్టీలతో భుజం భుజం కలిపి నిలబడతామని కూడా ఆ తీర్మానంలో తెలియజేశారు.

గతంలో రాజకీయ, ఆర్థిక రంగాలలో భారత దేశానికి రష్యాచేసిన సహాయాన్ని కొనియాడుతూ. పాకిస్తాన్‌కు ఆయుధాలు సహాయం చేయడం వలన భారతీయులలో తీవ్ర ఆందోళన, ఆగ్రహం కలిగాయని ఆ తీర్మానంలో తెలియజేశారు.

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణ్‌సింగ్ గిల్ హెచ్చరిక

మోగా, జులై 21— పాకిస్తాన్‌కు రష్యా ఆయుధ సహాయం చేయడంవల్ల, కాశ్మీర్, పంజాబ్ సరిహద్దులకు రక్షణ ప్రమాదం లేదనడానికి వీలులేదని. పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణ్‌సింగ్‌గిల్ నిన్నఇక్కడి చెప్పారు.

"ఆయుధాలు సహాయం చేయడం అంత ముఖ్యం కాదు, కాని, చైనా మాదిరిగా, రష్యా కూడా తన అండదండలబడుతుందని పాకిస్తాన్ భావిస్తుంది. అటువంటి ఆలోచన ప్రభావం ఇండో-పాక్ సంబంధాలపై ఉంటుంది, రష్యా-భారత దేశాల మధ్య అపోహలను కలిగిస్తుంది" అని కూడా ఆయన చెప్పారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన పై విషయం చెప్పారు.

తాష్కెంట్ ఒప్పందాన్ని గాలికివదలి ఈ ఒప్పందంమూలంగా పాకిస్తాన్ భారత దేశంపై మరొకసారి దుర్మార్గమణకు పూనుకునే అత్యంత ప్రమాదంఉందని ఆయన చెప్పారు. ఈ విషయాన్ని కేంద్రప్రభుత్వం సోవియట్ ప్రభుత్వంవద్దనిక్కి తెచ్చి మన సరిహద్దులపై పాకిస్తాన్ తిరిగి దుర్మార్గమణ జరపకుండా ఉండేటట్టుచూడాలని ఆయన కోరారు.

జనసంఘం నిరసన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 21 — అఖిల భారత జనసంఘం అదేశానుసారం నిజీ జనసంఘం సోమవారంనాడు "పాకిస్తాన్‌కు సోవియెట్ ఆయుధ సహాయం వ్యతిరేక దినం" జరపాలని నిర్ణయించారు.

ఈ సందర్భంగా, పాకిస్తాన్‌కు ఆయుధాల అమ్మకానికి నిరసనగా సుల్తాన్ బజార్ క్లాక్‌టవర్ వద్ద ఒక బహిరంగసభ జరుగుతుంది.

శ్రీ ఏ. కె. గోపాలన్ వివరణ

మద్రాసు, జులై 21—పాకిస్తాన్‌కు రష్యా ఆయుధాలు అమ్మడానికి నిర్ణయించిందని చెప్పబడే విషయంపై, జులై 22న పార్లమెంటు సమావేశం జరగకముందు తమ పార్టీ పార్లమెంటరీపక్షం చర్చిస్తుందని మార్క్సిస్టు కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ ఎ.కె. గోపాలన్ మొన్న ఇక్కడ తెలియజేశారు.

ఆ సమస్యనుగురించి తమపార్టీ ఇంతవరకు చర్చించలేదని మరొక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

తన స్వంత అభిప్రాయం చెప్పమని కోరగా, తనకిష్టమైనవారికి అమ్ముకోకుండా ఒక దేశం మరొక దేశంపై ఒత్తిడి తీసుకురాలేదని చెప్పారు. భారత దేశానికి వ్యతిరేకంగా ఆ ఆయుధాలను ఉపయోగించనని పాకిస్తాన్ వాగ్దానం చేసినట్టు కూడా సోవియట్‌యూనియన్ తెలియజేసిందన్నారు.

అమెరికా నుంచి ఆయుధాలు సంపాదించినప్పుడు కూడా పాకిస్తాన్, ఇదే విధమైన వాగ్దానం చేసిందని, కాని తరువాత దానిని నిలబెట్టుకొనలేదన్న విషయాన్ని గుర్తుచేయగా, ఆ సమస్యపై తమ పొలిట్ బ్యూరో చర్చించవలసి ఉందని, అప్పుడు పార్టీ దృక్పథం నిర్ణయించబడుతుందని ఆయన చెప్పారు.

రద్దు చేయాలని ఫార్వార్డ్‌బ్లాక్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 21 — పాకిస్తాన్‌తో చేసుకొన్న ఒప్పందాన్ని "రద్దుచేయడం మినహా" మరేదీ భారత ప్రజలను సంతృప్తి పరచలేదని ఫార్వర్డ్‌బ్లాక్ ప్రతినిధివర్గం నిన్న ఇక్కడ సోవియెట్ యూనియన్ సమాచార కేంద్రానికి సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో తెలియజేశారు.

పాకిస్తాన్‌తో చేసుకున్న ఒప్పందం "తీవ్ర ఆందోళనకరమైనదని" అది మాస్కో చేసిన "ద్రోహ చర్య" అని, భారత దేశంతో ప్రస్తుతం స్నేహంభావంగా లేని దేశానికి ఆయుధాలు, సైనిక సహాయం చేయడం తప్పకుండా అమిత్ర చర్య అని ఆ విజ్ఞప్తి పత్రంలో తెలియజేశారు.

విన్న ఉదయం నుంచి, ఆ కేంద్రం ద్వారాలవద్ద పోలీసు కావలా ఏర్పాటు చేయబడింది.

ఆయుధాలను గనుక రష్యా పాకిస్తాన్‌కు సరఫరా చేసే సోవియెట్ నిర్ణయానికి వ్యతిరేకంగా ఢిల్లీ, పంజాబ్, హర్యానా రాష్ట్రాల ఫార్వర్డ్ బ్లాక్ శాఖలు ప్రదర్శనలు జరుపుతాయని ఆ విజ్ఞప్తి పత్రంలో హెచ్చరించారు.

శ్రీ బి.బి. దాస్ విమర్శ

కటక్, జులై 21—పాకిస్తాన్‌కు సోవియెట్ ఆయుధ సహాయం తాష్కెంట్ దృక్పథాన్ని విచ్ఛిన్నం చేసిందని పార్లమెంటు సభ్యులు శ్రీ బంకా బిహారీదాస్ నిన్నఇక్కడ చెప్పారు.

ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా భారత ప్రభుత్వం నిరసన తెలియజేయాలని ఆయన కోరారు.

విద్యార్థులకు ఫీజుల మినహాయింపు

వర్షాభావం దృష్ట్యా ఒరిస్సా మంత్రివర్గ నిర్ణయం

భువనేశ్వర్, జులై 21—వర్షాభావానికి బాగా గురైన ప్రాంతాలలోని విద్యార్థులకు జీతాలను, పరీక్ష ఫీజులను మినహాయించడానికి ఒరిస్సా మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించినట్టు తెలుసున్నది.

ఈ పద్దుపై 25 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ పద్మిత మోహన్ ప్రధాన్ అధ్యక్షతనన్ని జరిగిన ఉపసంఘం సమావేశంలో, వర్షానికి గురైన ప్రాంతాలలోని ప్రజలకు సహాయంగా వచ్చే ఆగస్టు ఒకటవతేదీ నుంచి ఉచితంగా యాభై శాతం బియ్యం, అంతే గోధుమ ఇవ్వడానికి కూడా నిర్ణయించారు. ప్రస్తుతం గోధుమ, మొక్కజొన్నలు ఉచితంగా ఇస్తున్నారు.

ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ టెహరాన్‌లోని భారతీయులను కలుసుకున్నప్పటి చిత్రం

క్రీడాభిరామం

బ్రిటన్ ఆటగాని చేతిలో జైదీప్ ముఖర్జీ ఓటమి

ఈస్ట్‌బోర్న్ టెన్నిస్ టోర్నమెంట్‌లో

ఈస్ట్‌బోర్న్, జులై 21— ఇక్కడ మొన్న జరిగిన రోట్మన్స్ ఇన్విటేషన్ టెన్నిస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ మొదటిరౌండు మ్యాచ్‌లో ఇండియా ఆటగాడు జయదీప్ ముఖర్జీ బ్రిటన్ ఆటగాడు జియోఫ్ బ్లూయట్ చేతిలో ఓడిపోయాడు.

బ్లూయట్ గత అయిదేళ్ళలో వింబుల్డన్‌లో పాల్గొనడానికి నాలుగుసార్లు అర్హత సంపాదించుకొన్నాడు.

ఇండియా డేవిస్‌కప్ ఆటగాడు జైదీప్ ముఖర్జీపై బ్లూయట్ 6-2,5-3 స్కోరుతో ఆధిక్యం సంపాదించుకున్నాడు. అప్పుడు వర్షంరావడంవల్ల ఆట నిలిపివేయడం జరిగింది.

వర్షం తగ్గినతరువాత తిరిగి ఆటప్రారంభంకాగా, తొమ్మిదవ గేమ్‌లో ముఖర్జీపై బ్లూయట్ 4 5 స్కోరుతో ఆధిక్యం వహించాడు. పదవగేమ్‌లో కూడా గెలుపొందిన, బ్లూయట్ విజయం కైవసంచేసుకొన్నాడు.

విక్లెట్లనష్టం: 1-47, 2-60, 3-77, 4-90, 5-120, 6 130, 7-145, 8-149, 9-149.

బౌలింగ్: మెకంజీ 11 2-21-2, రెన్‌బెర్గ్ 14-0-46-1, హాల్ 20-5-29-4, మార్టిన్ 17-6-37-0, కౌపర్ 16-5-31-2.

గ్లోసెస్టర్‌షైర్ (రెండవ ఇన్నింగ్స్). డి గ్రీన్, బ్యాటింగ్ 30, సి. ఎ. మిల్టన్ బ్యాటింగ్ 16, ఎక్స్‌ట్రాలు 0, మొత్తం వికెట్ నష్టంపోకుండా 46

బ్రిస్టల్ క్రికెట్

గ్లోసెస్టర్ షైర్ జట్టుచే మూడు వికెట్లకు 296 పరుగులు

బ్రిస్టల్, జులై 21—ఆస్ట్రేలియా, గ్లోసెస్టర్ షైర్ జట్టులమధ్య నిన్న ఇక్కడ జరిగిన మూడు రోజులమ్యాచ్‌క్రికెట్‌ఆఖరోజు పోటీలో గ్లోసెస్టర్ షైర్ జట్టు టీ విరామ సమయానికి రెండవ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్ల నష్టానికి 296 పరుగులను స్కోర్చు చేసింది.

132 పరుగులు సాధించిన మిల్టన్ ఇంకా అవుట్ కాలేదు, ప్రోక్టార్ ఆ సమయానికి బ్యాట్ చేస్తున్నారు.

స్కోరు వివరాలు:— ఆస్ట్రేలియా (మొదటి ఇన్నింగ్స్)— అయిదు వికెట్లకు 351 పరుగులు డిక్లేరు.

గ్లోసెస్టర్ షైర్ (మొదటి ఇన్నింగ్స్):— డి. గ్రీన్ 50, సి. ఎ. మిల్టన్ 16, ఆర్.బి. వికోలాన్ 2. షెపర్డ్ రనౌట్ 43. ప్రోక్టార్ 0 ఎ.ఎస్, టాస్ 10, ఎమ్. బిసెక్స్ 7. జె.బి. మార్టిమోర్ 12. బి జె. మేయర్ నాటౌట్ 20, డి.ఆర్. స్మిత్ 0, జె. డావె రనౌట్ 4. ఎక్స్‌ట్రాలు 8, మొత్తం 172 పరుగులు.

అమెరికా రక్షణ వ్యయంలో కోత

వాషింగ్టన్, జులై 21— ప్రస్తుత సంవత్సరంలో వియత్నాం యుద్ధం సమేతంగా అమెరికా రక్షణ కార్యక్రమాలకు 72.20 కోట్ల డాలర్ల ఖర్చును మంజూరు చేసే అప్రోప్రియేషన్ బిల్లును మొన్న అమెరికన్ ప్రజా ప్రతినిధుల సభ అప్రోప్రియేషన్స్ కమిటీ ఆమోదించింది.

ఈ మొత్తం జనవరి బడ్జెట్టులో ప్రెసిడెంట్ జాన్సన్ కోరిన దాని కంటె 500 కోట్ల డాలర్లు తక్కువ.

జాతీయ ఆర్థిక స్థితి క్లిష్టంగా వున్న కారణంగా రక్షణ వ్యయాన్ని తగ్గించవలసి వచ్చినట్టు కమిటీ పేర్కొన్నది.

ఈ సంవత్సరం ఆమోదించిన రక్షణ వ్యయం నిరుటి కంటె దాదాపు 200 కోట్ల డాలర్లు తక్కువ.

వియత్నాంలోని అమెరికా సేనలకు సహాయం చేసే కార్యక్రమాలకు నిధులను తగ్గించలేదని ఆ కమిటీ తెలియజేసింది.

ఇజ్రాయెల్‌కు అమెరికా విమానాలు

ఇజ్రాయెల్‌కు కనీసం 50 ఎఫ్-4 పాంటమ్ జెట్ విమానాలను విక్రయించే విషయమై ఇజ్రాయెల్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకొనడానికి ప్రెసిడెంట్‌కు అధికారాలు లభించాయి.

ప్రారంభంలో విదేశ సహాయ కార్యక్రమాన్ని ఒక ఏడాదివరకు నిలుపుదల చేయాలని మితవాదులు చేసిన సూచనను ప్రజా ప్రతినిధుల సభ తిరస్కరించింది.

సైగాన్‌కు అమెరికా హామీలు

తప్పక నెరవేరగలవని ప్రెసిడెంట్ జాన్సన్ ఉద్ఘాటన

హోనలూలు, జులై 21— ప్రెసిడెంట్ జాన్సన్ మొన్నఇక్కడ ప్రెసిడెంట్ గుయెన్ వాన్ థియూకు స్వాగతం చెబుతూ. దక్షిణ వియత్నామ్‌కు ఇచ్చిన హామీలను అమెరికా నెరవేర్చగలదని ఉద్ఘాటించారు.

వియత్నాం యుద్ధ పరిస్థితిపై రెండు రోజులపాటు జరగనున్న విస్తృతమైన చర్చల సందర్భంలో ఇద్దరు ప్రెసిడెంట్లు కొన్ని గంటల తేడాతో ఇక్కడికి వచ్చారు.

వియత్నాంలో కమ్యూనిస్టుల సవాలు నెదుర్కొనడంలో ఉత్పన్నమైన సమస్యలను గురించి చర్చింపగలమని ప్రెసిడెంట్ గుయెన్‌వాన్‌థియూ అన్నారు.

ఒలింపిక్స్‌లో పాల్గొనే ఇండియా హాకీ జట్టు

ఇద్దరు సోదరులకు స్థానం

జలంధర్, జులై 21— ఒలింపిక్స్‌లో పాల్గొనే భారత హాకీ జట్టులో, 30 సంవత్సరాల తరువాత తిరిగి ఇద్దరు సోదరులకు స్థానం లభించింది.

1932, 1936ఒలింపిక్స్‌లో ధయాన్‌చంద్ అతని సోదరుడు రూప్‌సింగ్ పాల్గొన్నారు.

మెక్సికో ఒలంపిక్స్ గేమ్స్‌కు బల్బీర్ సింగ్. అతని సోదరుడు గురుబక్షసింగ్ ఎన్నికయ్యారు.

వీరిద్దరు రైల్వేలకు చెందినవారే.

క్రీడాకారుల సహాయ నిధికి పోటీలు

శ్రీ ఐ. ఎం. కపూర్‌చే 10 వేలు విరాళం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 21— క్రీడాకారుల సహాయనిధికిగాను అఖిలభారత ఫుట్‌బాల్ ఆటలపోటీలు నిర్వహించడానికి పదివేల రూపాయలు శ్రీ ఐ. ఎం. కపూర్ ఇచ్చారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు అధ్యక్షతన నిన్న జరిగిన సమావేశంలో కమిటీఏర్పాటు చేశారు.పోటీల నిర్వహణకుగాను 50 వేల రూపాయల బడ్జెట్‌ను ఆమోదించారు.

టోర్నమెంట్ కమిటీకి శ్రీ వి. బి. రాజు అధ్యక్షులుగాను, శ్రీ కె. కపూర్‌నాస్‌ను గౌరవ కార్యదర్శిగాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నెల్లూరు జిల్లాలో గవర్నరు పర్యటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, జులై 21— ఈ జిల్లాలో ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు రాష్ట్ర గవర్నరు, శ్రీ ఖందూభాయ్ దేశాయి ఈ క్రింది తాలూకాలలో పర్యటిస్తారు.

29వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు ఇక్కడకు వస్తారు, సాయంత్రం నాలుగు గంటలకు జిల్లావరిషత్తు సభ్యుల సన్మానం. ఆరుగంటలకు మున్సిపల్ కౌన్సిల్ సన్మానాలలో పాల్గొంటారు.

మరునాటి ఉదయం తొమ్మిదింటికి గూడూరులో పౌర సన్మానం, పంచాయతీ సమితి సన్మానం. సాయంత్రం మూడు గంటలకు కోట సమితి సభ్యుల సన్మానం. అయిదింటికి వాకాడు విద్యా సంస్థలచే సన్మానాలు.

31 వ తేదీ ఉదయం తొమ్మిదింటికి నెల్లూరులోని హాస్టళ్ళను గవర్నర్ సందర్శిస్తారు. పదింటికి సంగం, కనిగిరి రిజర్వాయర్ చూసి నెల్లూరు వస్తారు. నాలుగు గంటలకు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆరు గంటలకు మద్రాసు-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్ వెడతారు.

కాలేజీ ఉపాధ్యాయుల యు. జి. సి. స్కేల్స్

శ్రీ డి. సూర్యప్రకాశరావు ప్రభృతుల వివరణ

హైదరాబాద్, జులై 21— రాష్ట్రంలోని కళాశాల ఉపాధ్యాయులకు యు. జి. సి. స్కేల్స్ ఇస్తున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి చెప్పడం వాస్తవాన్ని వక్రీకరించడమేనని శ్రీ డి. సూర్యప్రకాశరావు, శ్రీ అనందరావు తోట, శ్రీ ఎం. జె. మాణిక్యారావు నిన్న చేసిన సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

మహారాష్ట్ర, మద్రాసు, మైసూరు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు ఇస్తున్నట్టుగా యు.జి.సి. స్కేల్సుకు సంబంధం లేకుండా కళాశాల ఉపాధ్యాయులకు పెంచిన కడవు భత్యం ప్రభుత్వం ఇవ్వవలసి ఉందని వారా ప్రకటనలో తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం విధానం నిర్ణయంలో ఎకౌంటెంట్ జనరల్‌కు ఎలాంటి సంబంధం లేదని, ఉపాధ్యాయులకు కడవుభత్యం విరాకరించడంలో న్యాయం లేదని కూడా ఆ ప్రకటనలో వారు తెలియజేశారు.

నాంపల్లిలో ముగ్గురు వ్యాపారస్తుల అరెస్టు

బ్యాటరీసెల్స్ ఎక్కువ ధరకు అమ్ముతున్నారనే ఆరోపణపై

హైదరాబాద్, జులై 21— "ఎవరెడీ బ్యాటరీ సెల్స్‌ను ఎక్కువ ధరకు అమ్ముతున్నందుకు, దొంగ నిల్వ చేస్తున్నారనే ఆరోపణపై నగర మండల నిషా సంఘం అధికారులు నాంపల్లి, కైరతాబాద్ ప్రాంతాలలోని దుకాణాలపై దాడిచేసి ముగ్గురు వ్యాపారస్తులను అరెస్టు చేశారు.

ఈ సందర్భంగా 79 టార్చ్‌లైట్ సెల్సును పట్టుకున్నారు.

అదేవిధంగా వరంగల్ పట్టణంలో దుకాణాలపై దాడిచేసి, కిరోసిన్ నూనె, పంచదార, గోధుమ పరుకులు బ్లాక్ మార్కెట్ చేస్తున్నారనే ఆరోపణపైన, ధరల పట్టికను పెట్టనందుకు నలుగురువ్యాపారస్తులను అరెస్టుచేశారు.

సాలుకు ఆరు భారీ నౌకల నిర్మాణానికి విశాఖలో ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్నం, జులై 21—

విశాఖపట్నంలో 1972-73 నుంచి సాలుకు ఆరు నౌకలను నిర్మించడానికి సంకల్పించినట్టు నిన్న ఇక్కడ హిందూస్థాన్ షిప్‌యార్డ్ ఛైర్మన్ శ్రీ ఎం పి. పాయ్ ప్రకటించారు.

ఆ నౌకలలో ఒకదాని ప్రమాణం 50 వేల టన్నులు వుండగలదు.

ప్రస్తుతం ఇక్కడ సాలుకు మూడు నౌకలు మాత్రమే తయారవుతున్నాయి. ఈ నౌకలలో ఒక్కొక్కదాని ప్రమాణం 12,500 టన్నులు మాత్రమే.

శ్రీ పాయ్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఇలా తెలియజేశారు:

"ప్రస్తుతం నౌకా నిర్మాణానికి అవలంబిస్తున్న విధానం 30 యేళ్ళక్రితం నాటిది. యంత్రాలు కూడా ముప్పయియేళ్ళ నాటివి. పందయేళ్ళనాటి యంత్రాలు కూడా కొన్ని కలవు.

"పాత యంత్రాలను తీసివేయడానికి మేము సంకల్పించాము. ఒక కమిటీ ఈ సమస్యను సమగ్రంగా పరిశీలించి నివేదికను భారత ప్రభుత్వానికి అందజేసింది. పది, పదమూడు, పదహారు కోట్ల చొప్పున ఖర్చుకాగల మూడు ప్రత్యామ్నాయ పథకాలు సిఫారసుచేయబడ్డాయి. ప్రథమ ఘట్టంలో పదికోట్ల పథకాన్ని అమలుపరడానికి మేము సంకల్పించాము. రెండవ ఘట్టంలో మరి మూడు కోట్లను, తృతీయ ఘట్టంలో అదనంగా మూడు కోట్లను ఖర్చు చేయదలచాము. ఇలా కాకపోతే పదికోట్ల స్కీమును సమగ్రమైన పథకంగా మార్చవచ్చు.

సాలుసరి నౌకా నిర్మాణ ప్రమాణాన్ని ఆరువరకు పెంచడం ఈ పథకాల ప్రధాన లక్ష్యం. నౌకల మరమ్మతులను పెద్ద ఎత్తున నిర్వహించడానికి కూడా అవకాశాలు కల్గుతాయి.

ప్రస్తుతం నిర్మాణ దశలోవున్న త్రయి డాక్ వచ్చే సంవత్సరం సెప్టెంబర్ నాటికి పూర్తి అవుతుంది.

భారీ నౌకలను నిర్మించడానికి ఇప్పటి బర్త్‌లకు బదులు పెద్ద తరగతి బర్త్రింగ్ డాక్‌ను ఏర్పరచుకొనడం అవసరం. ఈ పనికి సంబంధించిన ప్రతిపాదనలు కూడా నివేదికలో పొందుపరచబడ్డాయి."



మీ పొలాలకు మంచి ఎరువు సుఫల. శక్తివంతమైన నైట్రోజన్ ఫాస్ఫేట్ ఇందులో ఉంది. సుఫల పైరుకి సంపూర్ణ ఆహారం. అన్ని దూములకు పైరులకు చక్కని ఫలితాన్ని ఇస్తుంది. చిన్నచిన్న మాత్రలుగా తయారు కాబడినందున ఇది తేలికగా సమంగా కలిసిపోతుంది. వాతకంలో కాని రవాణాలో కాని ఏమీ నష్టం జరగదు. తేమ పోకకుండా లోపల పాలిథిన్ వున్న సంచుల్లో మీకు చేరుతుంది.

సుఫల ఇచ్చే ప్రయోజనాలు

20 శాతం నైట్రోజన్

ఇందులో 48 శాతం వరకూ నైట్రేట్ రూపంలో మొక్క త్వరగా ఎదగడానికి తోడ్పడుతుంది. మిగిలినదంతా అమోనియా రూపంలో నిరంతరాయ వృద్ధి నిస్తుంది.

20 శాతం ఫాస్ఫేట్

ఇందులో 30 శాతంవరకూ ఫాస్ఫేట్ నీటిలో కరిగి వెంటనే మొక్క ఎదుగుదలకు పెరగడానికి తోడ్పడుతుంది. మిగతా సిట్రేట్ ద్రావణీయరూపంలో సదా పెరగడానికి ఫలితం వచ్చేవరకు తోడ్పడుతుంది. మొత్తం 100 శాతం ఫాస్ఫేట్ ద్రావణీయరూపంలో లభిస్తుంది.

అనుబంధ మైక్రో పోషక పదార్థాలు

మెగ్నీషియం ఆక్సైడ్ దాదాపు 1.75 శాతం

కేల్షియం ఆక్సైడ్ దాదాపు 14 శాతం

గంధకం SO_3 - 1 శాతం పైగా

..సుఫలని వాడండి. అద్భుత ప్రయోజనాల్ని పొందండి!

ఉచిత భూసారపరీక్షకు, వ్యవసాయ విషయాల సలహాలకు ప్రాంతీయ ఆఫీసు
ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్,
ట్రాంబే యూనిట్
5-10-173
పశేమైదాన్ రోడ్డు,
హైదరాబాదు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor: Narla Venkateswara Rao.